జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 283 విశాఖపట్నం | మంగళవారం 29 జూన్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

# 8 జిల్లాల్లో కర్ఫ్యూ ఆంక్షలు సడలింపు

## కోవిడ్ థర్డ్ వేవ్‌పై పూర్తి సన్నద్ధంగా ఉండండి

## అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం

## కోవిడ్ నియంత్రణ, నివారణ, వాక్సినేషన్‌పై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో కోవిడ్ కర్ఫ్యూ నిబంధనలు సడలించారు. అయితే రాష్ట్రం మొత్తం కాకుండా కరోనా పాజిటివిటీ రేటు ఆధారంగా సడలిపులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 8 జిల్లాల్లో కర్ఫ్యూ ఆంక్షలు సడలించారు. కోవిడ్ పాజిటివిటీ రేటు 5 శాతం కన్నా తక్కువ ఉన్న 8 జిల్లాల్లో ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకూ కర్ఫ్యూ సడలింపు ఉండనుంది. రాత్రి 9 నుంచి 10 మధ్య దుకాణాలు, రెస్టారెంట్లు ఇతరత్రా మూసివేత కొనసాగుతుంది. రాత్రి 9 నుంచి ఉదయం 6 వరకూ యథావిధిగా కర్ఫ్యూ కొనసాగుతుంది. కోవిడ్ నివారణ చర్యలు, వ్యాక్సినేషన్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం చేపట్టిన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**సడలింపు జిల్లాలివే...**

అనంతపురం, కర్నూలు,గుంటూరు, విజయనగరం, విశాఖపట్నం, వైఎస్ఆర్ కడప, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో సాయంత్రం 6 గంటలవరకే సడలింపు ఉంటుంది. ఈజిల్లాల్లో పాజిటివిటీ రేటు 5శాతం కన్నా ఎక్కువగా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు. జులై 1 నుంచి జులై 7 వరకూ తాజా నిర్ణయాలు వర్తిస్తాయి. పాజిటివిటీ రేటు పరిశీలించాక ఈ జిల్లాల్లో పూర్తి సడలింపుపై మళ్లీ నిర్ణయం తీసుకోనున్నారు.

**కరోనా నియంత్రణ, నివారణ, వాక్సినేషన్‌పై సీఎం జగన్ సమీక్ష**

కోవిడ్ నియంత్రణ, నివారణ చర్యలను ముఖ్యమంత్రికి వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు వివరించారు. ఏపీలో ప్రస్తుతం యాక్టివ్ కేసులు 44,773 ఉన్నాయని, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారు 7998 ఉన్నారన్నారు. కోవిడ్ కేర్ సెంటర్లలో చికిత్స పొందుతున్నవారు 5,655. రికవరీ రేటు 96.95 శాతం, పాజిటివిటీ రేటు 4.46 శాతం ఉందని తెలిపారు. 8 జిల్లాల్లో ప్రస్తుతం 5 శాతం కంటే తక్కువ పాజిటివిటీ రేటు నమోదయ్యిందన్నారు. గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, వైయస్సార్ కడప, అనంతపురం, విశాఖపట్నం, విజయనగరం, కర్నూలు జిల్లాలో 5 కంటే తక్కువ పాజిటివిటీ ఉందన్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రులలో 93.62 శాతం బెడ్లు, ఆరోగ్యశ్రీ కింద రోగులకు చికిత్స అందిస్తున్నామన్నారు. 104 కాల్ సెంటర్ ద్వారా వచ్చిన కాల్స్ 868 మాత్రమేనని అధికారులు వివరించారు.

బ్లాక్ ఫంగస్

బ్లాక్ ఫంగస్ కేసులు 3329

చికిత్స పొందుతున్నవారు 1441

మృతి చెందినవారు 253

డిశ్చార్జ్ అయినవారు 1635

థర్ వేవ్ సమాచారం నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలతో కార్యాచరణను సీఎంకు వివరించిన అధికారులు

థర్డ్‌వేవ్ వస్తుందన్న సమచారంతో ఇప్పటికే మూడు దఫాలుగా నిపుణులతో వెబినార్ నిర్వహించామన్న అధికారులు

కొత్త వైద్యులకు కూడా ఈ వెబినార్‌లో చర్చించిన అంశాలతో అవగాహన కలిగించాలన్న సీఎం

టెలీమెడిసిన్ కూడా అందుబాటులో తెస్తున్నామన్న అధికారులు

(మిగతా 2లో..)

# అగ్ని-ప్రైమ్ క్షిపణి పరీక్ష సక్సెస్



భువనేశ్వర్,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: అణ్వాయుధ సామర్థ్యం కలిగిన అగ్ని-ప్రైమ్ క్షిపణిని ఇవాళ భారత్ విజయవంతంగా పరీక్షించింది. అగ్ని మిస్సైల్ సిరీస్‌లో భాగమైన అగ్ని ప్రైమ్‌ను ఇవాళ ఉదయం 10.55 నిమిషాలకు ఒడిశా తీరంలో పరీక్షించారు. చాందీపూర్‌లోని నాలుగవ లాంచ్ ప్యాడ్ నుంచి దీన్ని ప్రయోగించారు. అగ్ని ప్రైమ్ ఓ షార్ట్ రేంజ్ బాలిస్టిక్ మిస్సైల్. అది వెయ్యి నుంచి 1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న టార్గెట్‌ను చేధించగలదు. దీంట్లో ఎన్నో అడ్వాన్స్ ఫీచర్లు ఉన్నాయి.సుమారు వెయ్యి కిలోల పేలోడ్‌ను ఈ మిస్సైల్ మోసుకెళ్లగలదు. దీనికి అణ్వాయుధ సామర్థ్యం కూడా ఉన్నది. అగ్ని-1 సింగిల్ స్టేజ్ మిస్సైల్ కాగా.. అగ్ని ప్రైమ్‌లో రెండు స్టేజీలు ఉన్నాయి. కొత్త టెక్నాలజీతో అగ్ని ప్రైమ్ క్షిపణిని నిర్మించారు. దీంతో దీని బరువు గత అగ్ని వర్షన్లతో పోలిస్తే తక్కువగా ఉంటుంది. అగ్ని-4, అగ్ని5 మిస్సైళ్లలో ఉన్న టెక్నాలజీ కన్నా తేలికగా అగ్ని ప్రైమ్ ఉందని శాస్త్రవేత్తలు అన్నారు. అగ్ని-1 బాలిస్టిక్ మిస్సైల్‌ను ఇండియాలో తొలిసారి 1989లో పరీక్షించారు. 2004లో ఆ క్షిపణులను వినియోగంలోకి తెచ్చారు.

## రాష్ట్రంలో ఆక్సిజన్ సప్లై పూర్తి అందుబాటులో ఉంది: సింఘాల్



అమరావతి,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఆక్సిజన్ సప్లై పూర్తిగా అందుబాటులో ఉందని వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. కొందరు ఆక్సిజన్‌పై తప్పుడు రిపోర్టులు ఇచ్చి ప్రజలు, అధికారుల మనో ధైర్యాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ అలాంటి వారిపై చర్యలు తీసుకుంటారని చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. (మిగతా 2లో..)

## వైద్య రంగానికి రూ.50 వేల కోట్లు



దిల్లీ,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి:కొవిడ్-19 రెండో దశతో కుంగిన భారత ఆర్థిక వ్యవస్థకు ఊపిరిలూదేందుకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఉద్దీపనలు ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్ సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న పలు కీలక నిర్ణయాలను ప్రకటించారు. ముఖ్యంగా వైద్య వసతులను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

కేంద్ర తీసుకున్న కీలక నిర్ణయాలు...

టైర్ 2, 3 పట్టణాల్లో వైద్యసౌకర్యాల కల్పన విస్తరణ

ఉత్తర్‌ప్రదేశ్‌లో వైద్య సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి (మిగతా 2లో..)

## ఇచ్చిన మాట ప్రకారం నీటి వాట తీసుకుంటున్నాం: మంత్రి అనిల్



కర్నూలు,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నీటి వాట తీసుకుంటున్నామని జల వనరుల శాఖా మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఏ హక్కు ఉందో అదే తాము ఉపయోగించుకుంటున్నామని పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో 881 అడుగుల నీటిమట్టం రాక ముందే తెలంగాణ రాష్ట్ర అక్రమ కట్టడాల ద్వారా నీటిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ఏపిలోని అన్ని ప్రాంతాలకు నీరు చేరాలంటే తాము కూడా ప్రాజెక్ట్, లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు సామార్థ్యాన్ని (మిగతా 2లో..)

# కరోనా థర్డ్ వేవ్ ఎప్పుడు.. ఎయిమ్స్ చీఫ్ గులేరియా చెప్పింది ఇదీ!



న్యూఢిల్లీ, జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా సెకండ్ వేవ్ ఇంకా పూర్తిగా ముగియనే లేదు.. అప్పుడే థర్డ్ వేవ్‌పై ఆందోళన మొదలైంది. థర్డ్ వేవ్ తప్పదు అన్నది చాలా మంది వాదన. అయితే అది ఎప్పుడు వస్తుందన్నదానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పెద్దగా సమయం పట్టకపోవచ్చని ఒకరు, కనీసం ఆరు నుంచి 8 నెలలు పడుతుందని మరొకరు చెబుతున్నారు. అయితే తాజాగా ఎయిమ్స్ చీఫ్ రణ్‌దీప్ గులేరియా ఈ థర్డ్ వేవ్‌పై స్పందించారు. ఒకవేళ ప్రజలు కొవిడ్ నిబంధనలు పాటించకపోతే వచ్చే 6 నుంచి 8 వారాల్లోనే థర్డ్ వేవ్ రావచ్చని ఆయన హెచ్చరించారు.డెల్టా ప్లస్ వల్లే కరోనా థర్డ్ వేవ్ వస్తుందా అన్న ప్రశ్నపై స్పందిస్తూ.. ఆ వేరియంట్‌ను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాం. ప్రస్తుతానికి ఇండియాలో ఆ వేరియంట్ ప్రభావం ఎక్కువగా లేదు. డెల్టా ప్రభావమే మన దగ్గర ఎక్కువ. అందువల్ల దానిని ట్రాక్ చేయడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ చేయాలి అని గులేరియా అన్నారు. ఈ వేరియంట్ ఎలా ప్రవర్తిస్తోందో ఎప్పటికప్పుడు చూస్తూ అందుకు తగిన విధంగా సిద్ధం కావాల్సి ఉంటుందన్నారు.అయితే ఈ మూడో వేవ్ కోసం సిద్ధమవడంలో భాగంగా దేశంలో ప్రజారోగ్య వ్యవస్థను పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. మూడో వేవ్, డెల్టా ప్లస్ వేరియంట్‌లాంటి ముప్పు పొంచి ఉన్న ఈ సమయంలో మనం ఏం చేయగలమో చూడాలి. మన ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపరచడంపై దృష్టి సారించాలి అని గులేరియా అన్నారు. కాలానికి అనుగుణంగా ప్రజారోగ్య వ్యవస్థను మార్చుకోవాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ వైద్యం అందరికీ సమానంగా అందే ప్రాథమిక లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# 8 జిల్లాల్లో కర్ఫ్యూ ఆంక్షలు సడలింపు

(మొదటిపేజీ తరువాయి)

**సైకలాజికల్ కౌన్సిలింగ్**

కోవిడ్ బాధితులకు మానసిక నిపుణులతో సలహాలు, సూచనలు అందిస్తున్నామన్న అధికారులు

190 మంది సైకియాట్రిస్టులు, 16 మంది క్లినికల్ సైకాలజిస్టులుతో కౌన్సిలింగ్

సీఎంకు వివరించిన అధికారులు

ఐసీఎంఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం సైకలాజికల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్న అధికారులు

అవసరమైన వారికి మందులు కూడా అందిస్తున్నామని వెల్లడి

దీన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించిన సీఎం

**ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే... :**

ఏపీలో 8 జిల్లాల్లో కర్ఫ్యూ ఆంక్షలు సడలింపు

కోవిడ్ పాజిటివిటీ రేటు 5 శాతం కన్నా తక్కువ ఉన్న జిల్లాల్లో సడలింపు

8 జిల్లాల్లో ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటలవరకూ కర్ఫ్యూ సడలింపు

రాత్రి 9 నుంచి 10 మధ్య దుకాణాలు, రెస్టారెంట్లు ఇతరత్రా మూసివేయాలి

రాత్రి 9 నుంచి ఉదయం 6 వరకూ కొనసాగనున్న కర్ఫ్యూ

ఉభయగోదావరి, కృష్ణా, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో సాయంత్రం 6 గంటలవరకే సడలింపు

ఈ జిల్లాల్లో సాయంత్రం 6 నుంచి ఉదయం 6వరకూ కర్ఫ్యూ

ఈ జిల్లాల్లో పాజిటివిటీ రేటు 5శాతం కన్నా ఎక్కువగా ఉన్నందున నిర్ణయం

జులై 1 నుంచి జులై 7 వరకూ తాజా నిర్ణయాలు వర్తింపు

పాజిటివిటీ రేటు పరిశీలించాక ఈజిల్లాల్లో సడలింపుపై మళ్లీ నిర్ణయం

**థర్డ్ వేవ్ సన్నద్ధత**

కోవిడ్ థర్డ్ వేవ్ సమాచార నేపథ్యంలో 104 ద్వారా పిల్లలకు చికిత్స

24 గంటలూ అందుబాటులోకి పీడియాట్రిక్ టెలీ సేవలు

150 మంది పీడియాట్రిషియన్లు టెలీ సేవలు

ఇది ప్రారంభించే ముందు పీడియాట్రిషియన్ల అందరికీ శిక్షణ ఇప్పించాలి

దీనికోసం ఎయిమ్స్‌లాంటి అత్యుత్తమ సంస్థల నిపుణుల సేవలను వినియోగించుకోవాలి

జిల్లాల్లో సంబంధిత జేసీలను కూడా 104 సేవల్లో భాగస్వామ్యం చేయాలి

**వారి ఓనర్‌షిప్ ఉండాలి**

అడ్మిషన్లు అవసరమైతే తక్షణమే స్పందించి వారికి బెడ్లు ఇప్పించాలి

దీనికి అనుగుణమైన వ్యవస్థను బలోపేతం చేయండి

కోవిడ్ యేతర కేసులకూ 104 ద్వారా పద్ధతుల్లో సేవలు అందాలి

సీజనల్ వ్యాధులకూ 104 కాల్ సెంటర్ ద్వారా సేవలు అందాలి

విలేజ్ క్లినిక్స్, పీహెచ్‌సీలతోపాటు 104 కూడా ఆరోగ్యశ్రీకి రిఫరల్ పాయింట్‌గా వ్యవహరించాలి

మనం ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులను నియమించాం

మండలానికి రెండు పీహెచ్‌సీలు ఏర్పాటు చేశాం

ప్రతి వైద్యుడు నెలకు రెండుసార్లు గ్రామాల్లో పర్యటించాలి

ఎఫిషియన్సీ, ఎఫెక్టివ్‌నెస్ రెండూ ఉండేటట్లు రన్ చేయాలి





## యజ్ఞంలా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలి:ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు

### అధికారులు ప్రజా ప్రతినిధులను, నాయకులను ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలి

నందిగామజూన్28ప్రజాపాలన:నందిగామ పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ మున్సిపల్ ,రెవిన్యూ అధికారులతోమరియుసర్పంచులు ,వార్డు కౌన్సిలర్ లతో శాసనసభ్యుడు డాక్టర్ మొండి తోక జగన్ మోహన్ రావు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా గ్రౌండింగ్ (జగనన్న ఇళ్ల నిర్మాణం ) పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సా కారం చేసేందుకు కంకణం కట్టుకున్న రాష్ట్రప్రభుత్వం తొలిదశలో చేపట్టే ఇళ్ల నిర్మాణాలను వీలైనంత త్వర గా ప్రారంభించి వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేసే లక్ష్యంతో యంత్రాంగాన్ని సన్నద్ధం చేసిందని ,సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి దృఢ సంకల్పాన్ని ఆచరణ లో పెట్టేందుకు అధికార యంత్రాంగం ,స్థానిక ప్రజా ప్ర తినిధులు ,పార్టీ నాయకులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు.జులై 1,3 ,4 తేదీల్లో రోజుకు లక్ష చొప్పున మూడు రోజుల్లో మూడు లక్షల పేదల ఇ ళ్ల ను గ్రౌండింగ్ చేసేలా కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొం దించిందని ,సీఎం కార్యాలయం నుండి వాలంటీర్ వ్య వస్థ వరకు మొత్తం అధికార యంత్రాంగమంతా మె గా గ్రౌండింగ్ కార్యక్రమం పైనే దృష్టి కేంద్రీకరించారనిల బ్ధిదారులైన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లే కుం డా ఇళ్ల నిర్మాణ పనులలో అధికార యంత్రాంగం అం తా తోడుగా ఉ ంటుందని తెలిపారు.అదేవిధంగా జ గ నన్న కాలనీలలో ఇళ్లు నిర్మించి నివాసముండే ప్రజల కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే లోపే ఆయా కాలనీలలో రోడ్ల నిర్మాణం తా గు నీటి వ్యవస్థ ,విద్యుత్ సరఫరా వ్యవస్థ ,డ్రైనేజ్ వ్యవస్థలతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని వస తులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధు లను మంజూరు చేసిందని తెలిపారు.ప్రపంచంలో ఎ క్కడా కూడా ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి పేదల కోసం ఇన్ని లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదన్నారు ,ము ఖ్యమంత్రి నిర్దేశించిన సమయంలోగా ఇళ్ల నిర్మాణాల ను పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్ డివో ,ఎంపీడీవో, ఎంఆర్వో, మున్సిపల్ కమిష నర్ ,హౌసింగ్ డీఈ మరియు ఇతర అధికారులు ,సి బ్బంది ,సర్పంచులు ,నగర పంచాయతీ కౌన్సిల్ స భ్యులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు.

## అనవసరంగా బయటికి వస్తే చట్ట పరమైన కేసులు నమోదు చేస్తాం:ఎస్సై

వత్సవాయిజూన్28ప్రజాపాలన:వత్సవాయి మండ లంలో కోవిడ్ పాజిటివ్ రేట్ ఎక్కువగా ఉన్నందున మండల టాస్కోర్స్ మీటింగ్ నందు మండల అధికా రులు నిర్ణయం తీసుకుని గోపినేనిపాలెం, మాచినేని పాలెం, మంగోల్లు, భీమవరం గ్రామాలలో కంటైన్మెంట్ జోన్ లు ఏర్పాటు చేయబడ్డాయి. ఆ జోన్ లో ఎవరై నా అనవసరంగా బయటికి వచ్చి కోవిడ్ వ్యాప్తికి కా రణమైతే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని, వాహనాలు కూడా సెజ్ చేస్తామని హెచ్చరించడమైన ది.అదే విధంగా మండలం లోని అన్ని రకాల వ్యాపా ర దుకాణాలు సాయంత్రం 5 గంటలకే మూసివే యా లని, 5 నుంచి 6 మధ్యన ప్రజలందరూ కూడా ఇ ళ్లకు చేరుకుని ఇళ్ళల్లోనే ఉండాలని, సాయంత్రం 6 త రు వాత ఎవరైనా అనవసరంగా రోడ్లపైకి వచ్చి కోవిడ్ క ర్ఫ్యూ నిబంధనలను అతిక్రమించినయెడల వాహ నాలు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదుచే స్తా మని తెలియజేయడమైనది.



## సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రభుత్వం విఫలం-మాజీ ఎమ్మెల్యే



బెల్లంకొండ: (ప్రజా పాలన) :ప్రజలకు అందించే సంక్షేమ ఫలాలు. అర్హులైన నిరుపేదలకు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెదకూరపాడు మాజీ శాసన సభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెం ( ఆర్ %డ% ఆర్) సెంటర్లో ఓ వివాహానికి హాజరైన ఆయన అనంతరం సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఈ ప్రభుత్వ పనితీరు ఉందని దుయ్యబట్టారు నిజమైన నిరుపేదల కుటుంబాలకు రేషన్ కార్డులు తొలగించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఈ ప్రభుత్వాన్ని గుర్తుచేశారు ఎస్సీ. ఎస్టీ కార్పొరేషన్ నిధులు పక్కదారి కి మళ్లిస్తు దళితులను మోసం చేస్తోందన్నారు ఎన్నో సంవత్సరాల నుండి భార్యా భర్తలు విడిపోయిన వారికి ఇచ్చే ఒంటరి మహిళ పింఛన్ కు షరతులు పెట్టడం సరైన నిర్ణయం కాదన్నారు సంక్షేమ ఫలాలు పంపిణీలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు చేయూత ఒంటరి మహిళ రేషన్ కార్డులు తదితర సమస్యలతో ఒక్కొక్క గ్రామంలో చాలామంది ఉన్నారని గుర్తు చేశారు 100 లబ్ధిదారులలో 50 మందికే ఫలాలు అందుతున్నాయని అన్నారు అధికార పార్టీ నాయకులు విమర్శలకు ప్రతి విమర్శలు చెయ్యకుండా అభివృద్ధిపై ప్రజలకు అందించే సంక్షేమ వలాలు అందించటంలో కృషిచేయాలని దుయ్యబట్టారు మాట్లాడేటప్పుడు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుని ఏ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందో గుర్తుచేసుకోండని వివరించారు ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారని వారి నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ము చేయకూడదని తెలియజేశారు అధికార పక్షంలో ప్రతిపక్షం మొదలైందంటే ఈ ప్రభుత్వ పనితీరు ఏ విధంగా ఉందో దీన్నిబట్టే అర్థం చేసుకోవాలన్నారు ప్రజలు చేసిన తప్పు మళ్లీ చేసేందుకు సిద్ధంగా లేరని మళ్లీ తెలుగుదేశం పార్టీని నారా చంద్రబాబు నాయుడు గారిని అధికారంలోకి తీసుకురావటానికి ప్రజలే సిద్ధమవుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ నాయకులు. %జూంఎ% మస్తాన్ షరీఫ్. వెన్న సీతరామిరెడ్డి సముద్రం సత్యనారాయణ కిచ్చారెడ్డి. వెుగలి చిన్న నరసింహారావు వెంకట్ రామిరెడ్డి .లక్ష్మీనారాయణ కొండయ్య సైదయ్య పూర్ణచంద్రరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉద్యోగుల ఆరోగ్యం మాకు ముఖ్యం డిటీసీ యం పురేంద్ర

**పదోన్నతులు కల్పించమని డిటీసీ యం పురేంద్రను కోరిన జోనల్ అధ్యక్షుడు యం రాజుబాబు డిటీసీ పురేంద్రకు కృతజ్ఞతలు తెలిపిన రాజుబాబు**

విజయవాడజూన్28ప్రజాపాలన : కోవిడ్ సమయంలో ఉద్యోగుల పట్ల మీరు అందించిన సహాయం సహకారాలు ఎప్పటికి మరువలేనిదని, జిల్లా రవాణాశాఖ అ ధికారిగా మా ఉద్యోగుల పట్ల చూపుతున్న సోదర భావం అదృష్టంగా భావిస్తున్నామని రవాణాశాఖ ఉ ద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం రాజుబాబు అన్నారు.బందరు రోడ్డు లోని, డిటీసీకార్యాలయంలో సోమవారం నాడు రవాణాశాఖ ఉద్యోగ సంఘ నా యకులు డిటీసీ యం పురేంద్రను మర్యాదపూర్వకం గా కలసి పూలమొక్కను అందజేశారు.జోనల్ అ ధ్య క్షుడు యం రాజుబాబు మాట్లాడుతూ, ఇటీవల జిల్లా లోని ఉద్యోగులు సీనియర్ అసిస్టెంట్లు గా పదోన్నతు లు పొందిన వారి స్థానాలలో జూనియర్ అసిస్టెంట్లు గా అర్హులైన కిందిస్థాయి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. కోవిడ్ సెకండ్ వేవ్ విజృంభిస్తున్న సమయంలో కూడా ఉద్యోగులను ఇంటినుండే విధులు నిర్వహించే విధంగా ఆదేశాలు ఇవ్వడం, కరోన వచ్చిన ఉద్యోగులకు గాని,వారికు టింబీకులకుగాని సకాలంలో వైద్యం అందేలా హాస్పిట ల్స్ వాళ్ళతో మాట్లాడి చేర్పించెదానిలో పూర్తిస్థాయి లో మీరు అందించిన సహాయంనకు కృతజ్ఞతలు తెలి జేస్తున్నామన్నారు.పురేంద్ర డిటీసీ గా జిల్లా బాధ్యత లు చేపట్టినప్పటినుండి తనదైన పనితీరును ప్రదర్శిం చడం ద్వారా అతి తక్కువ కాలంలోనే జిల్లా రవాణా శాఖకు మంచిపేరును తీసుకొచ్చారన్నారు. డిటీసీ పు రేంద్ర ఆధ్వర్యంలో పనిచేయడానికి అధికారులు, ఉ ద్యోగులు ఉత్సాహం చూపడం ఆయన పనితీరుకు నిదర్శనం అన్నారు.. శాఖాపరమైన విషయాలపై ఆ యనతో తిరగడం ద్వారా ఎన్నో విషయాలను తెలు సుకోగలిగామని, ఉద్యోగ సమస్యలను పరిష్కరించ డంతో పాటు శాఖాపరమైన పనితీరును ప్రదర్శించ డంలో డిటీసీ పురేంద్ర ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలు స్తారన్నారు.డిటీసీ మాట్లాడుతూ జిల్లాలోని అధికారు లు ఉద్యోగులు అందరూ కలిసిగట్టుగా పనిచేస్తానే శా ఖపరంగా మంచి గుర్తింపు రాగలుగుతాదనిఅన్నారు. ఉద్యోగులతో పనిచేయించుకోవడం ఒక్కటే కాదని వారి అనారోగ్య విషయాలలో కూడా నా బాధ్యతగా వీలైనంత సహాయంను అందించగలిగనన్నారు. ఉ ద్యోగుల విషయంలో ఎటువంటి సహాయం నేను చె య్యగల్గినది ఉన్న తప్పక అందిస్తానని డిటీసీ పురేం ద్ర అన్నారుడిటీసీని కలసిన వారిలో ఉద్యోగ సంఘ నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు, పి కవిత, కె రామ చంద్రరాజు, నాగేంద్రబాబు, శ్రీను, తేజ ఉన్నారు.



## రాష్ట్రంలో ఆక్సిజన్ సప్లై పూర్తి అందుబాటులో ఉంది: సింఘాల్

(మొదటిపేజీ తరువాయి)

“రాష్ట్ర వ్యాప్తంగా 322 ఆసుపత్రుల్లో కోవిడ్ రోగులకు ట్రీట్‌మెంట్ జరుగుతోంది. 75 శాతానికి పైగా బెడ్స్ ఇంకా అందుబాటులో ఉన్నాయి. కరోనా పరిస్థితిపై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. గత 24 గంటల్లో 71,758 శాంపిల్స్ టెస్ట్ చేస్తే 2,224 మందికి పాజిటివ్ వచ్చింది. 31 మంది కోవిడ్ కారణంగా చనిపోయారు ”అని తెలిపారు.

## ఇచ్చిన మాట ప్రకారం నీటి వాట తీసుకుంటున్నాం: మంత్రి అనిల్

(మొదటిపేజీ తరువాయి)

పెంచుకోవాలని తెలిపారు.‘చంద్రబాబు మతిభ్రమించినట్లే ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పత్రికలకు మతి భ్రమించి ఇష్టమొచ్చినట్లు పిచ్చి రాతలు రాస్తున్నారు. నీటి విషయంలో తెలుగుదేశం పార్టీ నేతలు నోరు విప్పడం లేదు. రాయలసీమ అభివృద్ధికి దోహదపడే పోతిరెడ్డిపాడు సామర్థ్యం లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుపై తెలుగుదేశం నాయకులు మద్దతివ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారు. జూమ్ మీటింగ్‌లకు పరిమితమైన తెలుగుదేశం నాయకులు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాయలసీమ వివక్షకులు టిడిపి నేతలే’ అంటూ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు.

## 8 జిల్లాల్లో కర్ఫ్యూ ఆంక్షలు సడలింపు

(మొదటిపేజీ తరువాయి)

వైద్య రంగానికి రూ.50 వేల కోట్లు

వైద్య సౌకర్యాల కల్పనకు రూ.50 వేల కోట్లు కేటాయింపు

కొవిడ్ ప్రభావిత రంగాలకు రూ.1.1 లక్షల కోట్ల రుణ హామీ

వైద్య సౌకర్యాల కల్పనకు రూ.50 వేల కోట్ల కేటాయింపు

ఇతర రంగాలకు రూ.60 వేల కోట్ల కేటాయింపు

వైద్య, ఆరోగ్యశాఖకు సాయం చేసే సంస్థలకు అండ

## ఇంకెక్కడి కరోనా



బెల్లంకొండ: (ప్రజా పాలన) కరోన మహమ్మారి విలయతాండవం చేస్తున్న వేళ కుటుంబాలకు కుటుంబాలనే కబలిస్తుంది భౌతిక దూరం పాటించాలని మాస్క్ లు ధరించాలని పోలీసులు రేయింబవళ్ళు ప్రచారం చేస్తున్నారు కానీ అవేవి వీళ్ళ మనసుకు పెట్టిన దాఖలాలు లేవు సోమవారం బెల్లంకొండ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు నందు బ్యాంక్ కస్టమర్ ల్లు క్యూ పద్ధతిగాని కరోనా నియమ నిబంధనలు కానీ పాటించటం లేదు శని ఆది వారాలు బ్యాంకులు లేనందున సోమవారం అధిక సంఖ్యలో ఖాతాదారులు రావడంతో రద్దీ ఎక్కువగా ఉన్నది ఇకనైనా బ్యాంక్ అధికారులు బ్యాంకు కు వచ్చే కస్టమర్లను ఒక క్యూ పద్ధతిగా పంపించాలని కరోనా నిబంధన గురించి కస్టమర్లకు తెలియపరచాలని కస్టమర్లు ప్రజలు కోరుతున్నారు.

## జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ చింతిరాల మీరయ్య మాదిగ



నరసరావుపేట,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: జూలై నెల ఏడవ తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో ఘనంగా నిర్వహించాలని నరసరావుపేట మండలం ఎమ్మార్పీఎస్ ఇంచార్జి చింతిరాల మీరయ్య మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం ములకలూరు లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మీరయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా మీరయ్య మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పిలుపుమేరకు ప్రతి పల్లెల్లోనూ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. మాదిగ లందరూ ఏకం కావాలని ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో గర్నెపూడి సాగర్, ఎమ్. అశోక్,నూనె నాగయ్య, నూనె హనుమంతరావు, జి రవి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపాలెం మోడల్ స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



రొంపిచర్ల,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: రొంపిచెర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలోని “ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్” విద్యార్థులు జాతీయ ప్రతిభ ఉపకార వేతన పరీక్షలో రాష్ట్రంలోనే అత్యధికంగా ఒకే పాఠశాల నుండి 21 మంది ఎంపిక అయిన సందర్భంగా విద్యార్థులును నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ లోని మోడల్ స్కూల్ లలో పోల్చితే విప్పర్ల రెడ్డిపాలెం మోడల్ స్కూల్ నుండి అత్యధికంగా విద్యార్థులు ఉపకార వేతనం సాధించి రాష్ట్రము లో మొదటి స్థానం సాధించారు. గుంటూరు జిల్లాలో అన్ని యాజమాన్య పాఠశాలలులో మొదటి స్థానం సాధించిన%శీ%దుకు ఉపాధ్యాయులును ఎమ్మెల్యే గారు అభినందించారు. రెడ్డిపాలెం మోడల్ స్కూల్ కు చాలా మంచి పేరుందని అక్కడ క్రమశిక్షణ, నాణ్యమైన విద్యకు పెట్టింది పేరని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు–నేడు కార్యక్రమం ద్వారా సుమారు 60 లక్షల రూపాయల తో ఈ పాఠశాలను అభివృద్ధి చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంనికి రొంపిచెర్ల మండల ఎం ఈ ఓ బాబుల్ రెడ్డి ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవినాయక్ ,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి గడప వద్దకు సంక్షేమ పథకాలను అందిస్తున్నాము:ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**నరసరావుపేట పట్టణంలో టీడీపీ,జనసేన నుండి వైసీపీ లోకి భారీగా చేరికలు**

**వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**33వ వార్డుకు చెందిన 40 కుటుంబాలు టీడీపీ,జనసేన ను వీడి కాపు ,రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు వైసీపీలో చేరిక**

**వార్డులో వైసీపీ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**వాలంటీర్ల వ్యవస్థ,సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి పరిపాలనలో ఒక విప్లవం తీసుకువచ్చమ్. గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నాం**

**ఆళ్ల చిన్నశ్రీను తో పాటుగా పార్టీ లో చేరుతున్న 40 కుటుంబాలను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం**







నరసరావుపేట, జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: నిరుపేదల గడపల వద్దకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
లికుల, మత, ప్రాంత,పార్టీ బేధాలు చూపించం .అందరినీ సమన్యాయం పాటిస్తాం.చంద్రబాబు చేసిన తప్పు మనం చేయకూడదని జగన్మోహన్ రెడ్డి మాకు సూచన చేస్తూ ఉంటారు,
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు నిండింది. ఈ రెండేళ్ళ కాలంలో ఎన్నో విప్లవాత్మక పథకాలు, మార్పులు వచ్చాయని,. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం మని అన్నారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విదంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందిస్తున్నారని, ఈ తరుణంలో ప్రతిపక్ష పార్టీలు టీడీపీ, జనసేన అడుగడుగునా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి అడ్డతగులుతూ వనలేని ఆరోపణలు చేస్తూ నానా యాగీ చేస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై , టీడీపీ ,జనసేన అవలంబిస్తున్న పనులకు విసుగెత్తి నరసరావుపేట పట్టణంలో ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 40 కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నాయి. నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సుపరిపాలన కు నరసరావుపేట ను అభివృద్ధి చేస్తున్న తీరుకు ముగ్దులై పార్టీలో చేర్చున్నామని మరియు టీడీపీ అవలంబిస్తున్న కార్యక్రమాలు అభివృద్ధికి అడ్డుపుల్లగా మారుతున్నాయని .నీచ బుద్ధితో వారు చేసే ఆరోపణల్లో ఏ మాత్రం వాస్తవాలు లేవని కావున ఆ పార్టీని వీడి వైసీపీ లో చేరుతున్నామని తెలిపారు. టీడీపీ,జనసేన నుండి కాపు,రజక సామాజిక వర్గానికి చెందిన 40 కుటుంబాలు మా సుపరిపాలన కు మెచ్చి వైసీపీ లో చేరటాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నానని తెలిపారు. వార్డులో ఏర్పాటు చేసిన ఎత్తయిన జెండా నియోజకవర్గంలో ఎక్కడా లేదని ,జెండా ఆవిష్కరించటం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ వార్డులో నలుగురితో ప్రారంభమైన వైసీపీ ప్రస్థానం నేడు 500 మంది కార్యకర్తలు మరెందరో అభిమానులు తో వర్ధిల్లుతుందని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి పరిపాలనలో ఒక విప్లవం తీసుకొచ్చామని తెలిపారు. గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తూ గడప వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ఈ వార్డులో 231 మందికి ఇళ్ల పట్టాలు అందజేసామని వారందరు ఇళ్ళు నిర్మించుకుని సంతోషంగా జీవించాలని కోరారు. ఈ విదంగా పార్టీలో చేరిన ఆళ్ల చిన్న శ్రీనివాసరావు , అరిగెల రాములు , చెన్నంశెట్టి వీరంజనేయులు , కొవూరి కృష్ణ , కర్నాటి రోశయ్య , అరిగెల నరసయ్య తదితర 40 కుటుంబాల వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్ , యువజన సంఘ అధ్యక్షుడు ఎన్.కె. ఆంజనేయులు , వైసీపీ నాయకులు కొమ్మసాని కమలాకర్ రెడ్డి ,వైసీపీ మహిళా నాయకురాలు సుజాత పాల్ , రామిశెట్టి కొండా , పుల్లంసెట్టి శ్రీనివాసరావు , ఎర్రంశెట్టి బాబ్జి ,గుదే రామయ్య ,వార్డ్ నాయకులు మర్రిపూడి రాంబాబు , రామకోటేశ్వర రావు , కుప్పల శ్రీనివాసరావు , శేషమ్మ ,వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ దిమ్మెలను ధ్వంసం చేసే అరాచక పాలనలు ఈ ప్రభుత్వ హయాంలోనే చూస్తున్నాం:తంగిరాల సౌమ్య

నందిగామ28జూన్ ప్రజాపాలన:డివిఆర్ కాలనీనం దు శనివారం అర్ధరాత్రి తెలుగుదేశం పార్టీ దిమ్మెను ధ్వంసం చేసిన ప్రాంతాన్ని మరియు తిరిగి పునర్నిర్మిం చిన పార్టీ దిమ్మెను స్థానిక తెదేపా నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం మాజీ శాసన సభ్యురాలు తంగి రాల సౌమ్య మాట్లాడుతూశనివారం అర్ధరాత్రి పట్ట ణం 18 వ వార్డు డి.వి.ఆర్ కాలనీ నందు తెలుగు దే శం పార్టీ దిమ్మెను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదనిహితవుపలికారు.గత 30 ఏళ్ల నందిగామ రాజ కీయ చరిత్రలో ఇలాంటి సంఘటనలు ఎన్నడు లేవు .వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో చాలా చోట్ల తెలుగుదేశం పార్టీ దిమ్మెలను,విగ్రహాలను ధ్వంసం చే యడం జరిగినది.నియోజకవర్గంలో ఇంకా ఎప్పుడు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉం డేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీ సుశాఖ వారికి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా గ్రౌండింగ్ మేళా కార్యక్రమం నిర్వహించాలి:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడుజూన్28 (ప్రజాపాలన) వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో సోమవారం జల్లి ఏసో బు కమ్యూనిటీ హాల్ నందు హౌసింగ్, రెవిన్యూ అధి కారులు,మండల నాయకులు, సర్పంచులు ,వార్డు మెంబర్లతో శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అధ్యక్షతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా గ్రౌండింగ్ (జగనన్న ఇళ్ల నిర్మాణం ) పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సా కారం చేసేందుకు కంకణం కట్టుకున్న రాష్ట్రప్రభుత్వం తొలిదశలో చేపట్టే ఇళ్ల నిర్మాణాలను వీలైనంత త్వర గా ప్రారంభించి వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేసే లక్ష్యంతో యంత్రాంగాన్ని సన్నద్ధం చేసిందని ,సీఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి దృఢ సంకల్పాన్ని ఆచరణ లో పెట్టేందుకు అధికార యంత్రాంగం ,స్థానిక ప్రజా ప్ర తినిధులు ,పార్టీ నాయకులు అదేవిధంగా నందిగామ నియోజకవర్గ జగనన్న కాలనీల ఇంచార్జి,పిడి డిఆర్ డివో శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న కాలనీల లో ఇళ్లు నిర్మించి నివాసముండే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే లో పే ఆయా కాలనీలలో రోడ్ల నిర్మాణం ,తాగు నీటి వ్య వస్థ ,విద్యుత్ సరఫరా వ్యవస్థ ,డ్రైనేజ్ వ్యవస్థలతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని వసతులను ఏర్పా టు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూ రుచేసిందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలోహౌసింగ్ డి ఇ వీరభద్రయ్య ,మండల తాశీల్దార్ మద్దినేని వెంకట్రామయ్య, ఎంపీడీవో రామకృష్ణ నాయక్ ,రాష్ట్ర షేక్ కార్పోరేషన్ డైరక్టర్ షహనాజ్ బేగం, జెడ్పీటీసీ సభ్యురాలు కీర్తి సౌజన్య, వ్యవసాయ మార్కెట్ యా ర్డ్ వైజ్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, జుజ్జూరు గ్రామ సర్పంచ్ రమావత్ కోటి , మండలస్థాయి వైకాపా నా యకులు, వివిధ రంగాల మండల అధికారులు పాల్గొ న్నారు.

## రైతుల ధాన్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలి

వీరులపాడుజూన్28 (ప్రజాపాలన)వీరులపాడు మం డలం జగన్నాథపురం గ్రామం లో సిపిఎం జిల్లా కార్య దర్శి డి. వి. కృష్ణ మాట్లాడుతూజిల్లా లో ధాన్యం పం డించే రైతులు అనేకఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ధాన్యం అమ్మి రెండు నెలలు గడుస్తున్నా సుమారు 250కోట్ల బకాయి లు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం రై తులకు చెల్లించకపోవడం సిగ్గు చేటు. తరుగు పేరు తో కింటాకు 10కేజీ లు తీసివేయడం రైతులు నిలువు నా దోపిడీ చేయడమే. ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారు లకు, ప్రజా ప్రతినిధులకు పలు మార్లు విజ్ఞప్తి చేసిన ప్పటికీ స్పందించక పోవడం దారుణం. పరిస్థితులు ఇ లాగే కొనసాగితే సిపిఎం ఆధ్వర్యంలో రైతుల తో కలి సి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టవలిసి వస్తుందని హె చ్చరించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వ డం లో గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం వ్యవహ రిస్తుంది. కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇవ్వా లి. గత సంవత్సరం పంట భీమా లక్ష లోపు ఉన్న రై తులకు మాత్రమే అందింది. మిగిలిన వారికి వెంటనే ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి ల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శికోట క ళ్యాణ్, లాల్ అహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# విధినిర్వహణలో మహిళ పోలీస్‌లు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించాలి:గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ





గుంటూరు,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: విధినిర్వహణలో మహిళా పోలీసులు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించాలని గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ వీడియో కాన్ఫరెన్స్ లో మహిళా పోలీసులకు తెలిపారు.గుంటూరు రూరల్ జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది తో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి,వారికి దిశా నిర్దేశం చేసిన గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్ని .గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి నుండి పూర్తిస్థాయి మహిళా పోలీసు గా రాష్ట్ర ప్రభుత్వం వారిచే నియమించబడి, పోలీస్ శాఖలో అంతర్భాగమైన మీ అందరికీ శుభాకాంక్షలు అని,గుంటూరు రూరల్ జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క మహిళా పోలీసుకు ఎస్పీ తెలిపారు. సోమవారం ఎస్పీ విశాల్ గున్నీ వీడియో కార్ఫ్రాన్స్ తో మాట్లాడుతూపోలీస్ శాఖలో భాగమైన మీకు మునుపటి కంటే ఇప్పుడు ఎక్కువ అధికారాలు వచ్చినవని,అదే సమయములో భాద్యతలు కూడా అదేస్థాయిలో పెరిగినవి కావున ప్రతి ఒక్కరూ కష్టపడి ప్రజా రక్షణ కొరకు పనిచేయాలని తెలిపారు. స్థానిక ఎన్నికల సమయములో క్షేత్ర స్థాయిలో మహిళా పోలీస్ వారు ఏ విధంగా విధులు నిర్వహించారో నాకు తెలుసని,ఎన్నికలు ప్రశాంత వాతావరణములో జరగడానికి మీ పాత్ర కూడా ఉందని అభినందించారు. నిరంతరం మీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారి తో సమన్వయం కలిగి ఉండాలని, క్షేత్ర స్థాయిలో మీగ్రామాల్లో పర్యటించి మహిళలకు సంబంధించిన సమస్యలను అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని, ప్రజల్ని ఇబ్బందులకు గురి చేసే ఆకతాయిల సమాచారాన్ని,బెల్ట్ షాపులు నిర్వహణ,నాటుసారా విక్రయం వంటి సమాచారాన్ని మీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారి కి ఎప్పటికప్పుడు తెలియ పరచాలని తెలిపారు. మహిళలు పొలలాలకు వెళ్ళేటప్పుడు,విద్యార్థినులు పాఠశాల మరియు కళాశాలలకు వెళ్ళేటప్పుడు వారిపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేసే వారి గురించి,గొడవలు పడుతూ జులాయిగా తిరిగే వారి గురించి, ఫేస్బుక్ , వాట్సాప్ మరియు ఇతర సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన సందేశాలను పంపిస్తూ మానసికముగా మహిళలను వేధించేవారి సమాచారాన్ని,వార్డు వాలంటీర్ మరియు సచివాలయం సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పోలీసుస్టేషన్ అధికారి గారికి తెలియపరచాలని తెలిపారు. గుంటూరు రూరల్ జిల్లా పరిధిలో మహిళల భద్రత మరియు సంరక్షణ కోసం ప్రత్యేకశ్రద్ద తీసుకుంటున్నామని ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి , డీజీపి ఉత్తరువుల మేరకు,మహిళలను ఆపద సమయాలలో రక్షించడానికి రూపొందించిన దిశా యాప్ గురించి జిల్లా వ్యాప్తముగా విస్తృత ప్రచారం నిర్వహించి,ఈ యాప్ యొక్క ప్రాముఖ్యత , ప్రయోజనం మరియు ఉపయోగం పట్ల అవగాహన కల్పిస్తున్నామని కావున మీరు కూడా క్షేత్ర స్థాయిలో గ్రామములోని ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని ఆపదసమయాలలో సహాయం పొందే విధముగా మహిళలకు తెలియచేయాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రములో 37 వేల డౌన్లోడ్ లతో గుంటూరు రూరల్ జిల్లా ద్వితీయ స్థానములో ఉందని,మున్ముందు ఇంకా ఎక్కువ మంది ఈ దిశా యాప్ ఉపయోగించే విధముగా అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళా పోలీస్ వారు తమ మొబైల్ నంబర్ ను గ్రామములోని ప్రతి మహిళ తెలుసుకునే విధంగా చూడాలని తెలిపారు. మహిళా పోలీస్ యొక్క భాధ్యత మీ మీద ఉందని,వారికి విధి నిర్వహణలో ఎప్పుడు ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించి, పరిష్కరించాలని,మహిళా పోలీస్ వారితో సమన్వయం చేసుకోవడానికి ప్రత్యేకముగా ఒక వాట్సప్ గ్రూపు రూపొందించి,రోజు వారి సమాచారాన్ని తెలుసుకోవాలని, లిమహిళా పోలీసులను కూడా మహిళా కానిస్టేబుళ్ళ వలే భావించాలని తెలిపారు.

## కర్ఫ్యూ నిబంధనలు విధిగా పాటించాలి: ఎస్ఐ



వేటపాలెం, జూన్ 28 (ప్రజాపాలన): కరోన కర్ఫ్యూ నిబంధనలు ప్రజలు విధిగా పాటించాలని ఎస్ఐ కె కమలాకర్ కోరారు. సోమవారం గ్రామంలోని గడియార స్థంభం సెంటర్ లో ఆయన కర్ఫ్యూను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని పాట లేకుండా కర్ఫ్యూ సమయంలో అనవసరంగా బయట తిరుగుతున్న పలు వాహనాలను సీజ్ చేశారు. రెండవ దశ కరోనా నేపథ్యంలో ప్రజలందరూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ కరోన కట్టడికి సహకరించాలన్నారు. వేటపాలెం, చీరాల పరిసర ప్రాంతాల్లో కరోనా కేసులు పెరుగుతున్న నేపధ్యంలో కర్ఫ్యూ నిబంధనలు కట్టినతరం చేశామన్నారు. దుకాణదారులు సాయంత్రం 5 గంటలకు దుకాణాలు మూసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పిసి లు ఎన్. వెంక టేశ్వర్లు, అలెగ్జాండర్, సతీష్ బాబు, రవి, నారపరెడ్డితదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి-మునీర్**



చందోలు (పిట్టలవానిపాలెం),జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చందోలు సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి-మునీర్ తెలిపారు.జగనన్న స్వచ్ఛ సంకల్పం సన్నద్ధత కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని చందోలులో ఇంటింటికి తడి-పొడి చెత్త సేకరించే డస్ట్ బిన్స్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న స్వచ్ఛ సంకల్పం సన్నద్ధత కార్యక్రమంను విజయవంతం చేయాలని సచివాలయ సిబ్బంది, గ్రామ వలంట్రీలు కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటి చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ లో వేసి ఉంచాలన్నారు.గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తద్వారా గ్రామాల పరిశుభ్రంగా ఉండడంతో పాటు ఎటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మైనారిటీ నాయకులు హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరేంద్ర బాబు, వాలీంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 29, జూన్ 2021

# మంచి చొరవ !

జమ్ముకశ్మీర్ రాజకీయ పక్షాల నేతలతో గురువారం ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించిన సమావేశం మంచి ముందడుగు. ఈ భేటీ నిరవధికంగా మూడు గంటలపాటు కొనసాగడమే అది విజయవంతమైనదనడానికి నిదర్శనమని బీజేపీ నాయకులొకరు వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రప్రతిపత్తి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రధాని నోట విస్పష్టంగా వినడం కొందరికి కచ్చితంగా ఆనందం కలిగించే ఉంటుంది. రెండేళ్ళక్రితం మాటమాత్రంగానైనా చెప్పకుండా, ప్రత్యేకప్రతిపత్తిని ఏకపక్షంగా రద్దుచేసిన కేంద్రప్రభుత్వం ఇప్పుడు తమను ఇలా పిలిచి, స్వయంగా ప్రధాని నేతృత్వంలోనే సమావేశం నిర్వహించడం వారికి మెట్టుదిగిరావడంగా కూడా కనిపించి ఉండవచ్చు. రాష్ట్రాన్ని హఠాత్తుగా కేంద్రపాలిత ప్రాంతంగా మార్చేసిన కేంద్రపెద్దలు సరైన సమయంలో, కాస్త ముందూవెనుకా చూసుకొని తిరిగి రాష్ట్రం చేస్తామని గతంలోనే పలుమార్లు అన్నారు. ఇప్పుడు ప్రధాని నోట వెలువడిన మాట కొత్తదేమీ కాదు కానీ, నియోజకవర్గాల పునర్విభజన సాధనే లక్ష్యంగా జరిగిన సమావేశం కనుక, అది మరోమారు వినిపించింది. పునర్విభజన ప్రక్రియ ఎంతవేగంగా ముగిస్తే అంత వెంటనే ఎన్నికలు జరుగుతాయని ప్రధాని ప్రకటించారు. ఒక్క మరణం సంభవించినా బాధాగానే ఉంటుందనీ, కశ్మీర్‌కోసం, దేశంకోసం సమష్టిగా పనిచేయాలనడం ద్వారా ప్రధాని అక్కడున్నవారితో చేయిచేయి కలిపిన సందేశం ఇచ్చారు. శాంతి, ప్రజాస్వామ్యం, ప్రజల్లో కొత్త ఆశలు ఇత్యాది మాటలన్నీ వాతావరణం చక్కగా ఉన్నదని చెప్పడమే. శాంతికోసం ఏమైనా చేస్తాననీ, సంఘర్షణ తనకు నచ్చదని కూడా ప్రధాని అన్నట్టు సమావేశంలో పాల్గొన్న పీపుల్స్ కాన్ఫరెన్స్ నేత చెప్పుకొచ్చారు. సమావేశం యావత్తూ చక్కగా సాఫీగా సాగిందనీ, ఇకపై జమ్ముకశ్మీర్ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్న నమ్మకం తమకు కలిగిందని నజ్జాద్‌లోన్ అంటున్నారు. ప్రత్యేకప్రతిపత్తి రద్దుచేసిన తరువాత కేంద్రం ఇటుతిరిగిచూడటం ఇదే మొదటిసారి కనుక ఈ భేటీకి ఎంతో ప్రాధాన్యం ఉన్నది. 2019 ఆగస్టు పూర్వస్థితి సాధనే లక్ష్యంగా పెట్టుకున్న గుప్కార్ అలయెన్స్ ఈ సమావేశంలో తన వాదననైతే వినిపించగలిగింది. అయితే, ఈ లక్ష్య సాధనకోసం ప్రజలను రెచ్చగొట్టేదీ, అడ్డుతోవలు తొక్కేది లేదనీ న్యాయమార్గంలో నడుస్తామని ఒమర్ అబ్దుల్లా ప్రకటించారు కనుక కేంద్రానికి ఏ బాధా ఉండదు. 370 అధికరణ విషయం కోర్టు విచారణలో ఉన్నది కనుకనే ప్రధాని మాట్లాడలేదని మరికొందరు సమర్థించారు. ఏతావాతా ఈ సమావేశంతో కేంద్రానికి తాను ఆశించిన రీతిలో అడుగులువేయడానికి వీలు ఏర్పడినట్టే. జమ్మూకశ్మీర్‌ను ఇదే రూపంలో ఎంతోకాలం కొనసాగించడం అసాధ్యం, ప్రమాదం కూడా. నియోజకవర్గాల పునర్విభజన నిమిత్తం గత ఏడాది కమిషన్ ప్రకటించగానే కశ్మీర్ రాజకీయపక్షాలనుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. 1995లో రాష్ట్రపతిపాలన ఉండగా ఈ ప్రక్రియ జరిగింది. తిరిగిపదేళ్ళకు జరగాల్సిన ప్రక్రియను రెండేళ్ళ ముందే ఫరూక్ అబ్దుల్లా ప్రజాప్రాతినిధ్యచట్టాన్ని సవరించి 2026వరకూ ముట్టుకోలేకుండా చేశారు. ఈ కారణంగా జమ్మూ ప్రాతినిధ్యం బాగా తగ్గిపోయిందని బీజేపీ బాధ. ఇప్పుడు తారుమారైన పరిస్థితులను తనకు అనుకూలంగా తిప్పుకోవడా నికి బీజేపీ ప్రయత్నించడం సహజం. ప్రధాన రాజకీయపక్షాల అనుమానమంతా ఈ పునర్విభజన ప్రక్రియలో కశ్మీర్‌కంటే జమ్మూ, లద్దాఖ్ ప్రాతినిధ్యం హెచ్చుతుందనీ, విలీనాలు, సంలీనాలతో అన్ని హద్దులూ మారిపోతాయనీ. కశ్మీర్ రాజకీయపక్షాలేవీ ఇంతకాలమూ రంజన్ ప్రకాష్ దేశాయ్ నేతృత్వంలోని డీలిమిటేషన్ కమిషన్ భేటీలకు హాజరుకాలేదు. పీడీపీతో తెగదెంపులు చేసుకొని, రాష్ట్రపతి పాలన విధించిన మూడేళ్ళ తరువాత కేంద్రప్రభుత్వం ఇప్పుడు అటువైపుగా దృష్టిసారించడానికి అఫ్ఘానిస్థాన్‌లో అనూహ్యంగా మారిన పరిస్థితులు, వేర్వేరు దిక్కుల్లో చైనా చొరబాట్లు కారణాలు కావచ్చు. స్థానిక ఎన్నికల్లో అతిపెద్దపార్టీగా అవతరించినప్పటికీ, కశ్మీర్‌లో వేళ్ళూనుకొనివున్న పాతతరం పార్టీల స్థానంలో సజ్జాద్‌లోన్ వంటివారిని ముందుకు తేగలమన్న నమ్మకం క్రమంగా చెరిగిపోవడమూ కావచ్చు. ఏదిఏమైనా కేంద్రం తీసుకొన్న ఈ చొరవ ప్రశంసనీయమైనదే. ఏ కారణాలతో చొరవచూపినప్పటికీ శాంతినెలకొనడం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులువేయడం ముఖ్యం.

# ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్న బిజెపి పాలన

ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి ఈ జూన్ 26కు 46 సంవత్సరాలవుతోంది. 1975 నుండి 1977 వరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి ప్రజల పౌర హక్కులను హరిస్తే...నేడు కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించకుండానే వివిధ రాజ్యాంగ సంస్థలను తన గుప్పెట్లో పెట్టుకుని...ప్రజల హక్కులను హరిస్తూ నిరంకుశ పాలన సాగిస్తోంది. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం 1975 జూన్ 25 అర్ధరాత్రే అనేకమంది నాయకుల్ని అరెస్టు చేసింది. 26 ఉదయం ఎమర్జెన్సీని ప్రకటించింది. సిపిఐ(ఎం) అగ్రనాయకులు మాకినేని బసవపున్నయ్యను అరెస్టు చేసి రాజమండ్రి జైలుకి తరలించారు. అర్ధరాత్రి యం.ఏ.గఫూర్‌తోపాటు వీరన్న-ఆలూరు, కర్నూలు రిటైర్డ్ టీచర్ కర్రెన్న, కొండ్రగుంట వెంకటేశ్వర్లు, జి.జె.రావు లాంటి అనేకమందిని అరెస్టు చేశారు. అరెస్టయిన గఫూర్ 3 రోజులు ఎక్కడున్నారో ఎవరికీ తెలియదు. చివరికి హైదరాబాద్ తరలించారు. హైదరాబాద్‌లో హెచ్.ఎం.టి సంస్థలో కార్మిక నాయకులు 8 మంది, ఐడిపిఎల్ మందుల కంపెనీలో 9 మంది ఎమర్జెన్సీ కింద అరెస్టు అయ్యారు. ఐ.డి.పి.ఎల్ కార్మిక నాయకుడు నాయర్, హెచ్.ఎం.టి నాయకులు పాండురంగారావు, పద్మారావు లాంటి వారిని ముషీరాబాద్ జైలుకు పంపారు. విశాఖ కార్మిక నాయకుడు గంగాధర రెడ్డిని అరెస్టు చేశారు. పోలీసుల నుండి తప్పించుకున్నవారు రహస్యంగా పని చేస్తూ ఉంటే, 4 నెలల తరువాత ఆంధ్రా యూనివర్శిటీలో బి.వి.రమణారెడ్డి (ఎస్ఎఫ్ఐ నాయకులు) అరెస్టయ్యాడు. నేను రాష్ట్ర కేంద్రంలో, నర్సింగరావు, బి.వి.రాఘవులు విశాఖలో రహస్యంగా ఉన్నాము. నన్ను కొంతకాలం తరువాత హైదరాబాద్ కేంద్రంగా యూనివర్సిటీలో పని చేయడానికి పార్టీ పంపింది. హైదరాబాద్‌లో డి.జి.నరసింహారావు అప్పటికే పని చేస్తున్నారు. ఎమర్జెన్సీలో కేవలం కమ్యూనిస్టులనే కాదు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, వ్యక్తుల్ని కూడా జైళ్ళలో తోసేసింది. ప్రజల్లో పెరిగిన అసంతృప్తి, కాంగ్రెస్ సంస్థలో సంక్షోభంతో ఎమర్జెన్సీ విధించారు. కథలు చాలా ఉన్నా స్థలాభావంతో ఇవ్వడం లేదు.

వ్యత్యాసం

నాడు ఎమర్జెన్సీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ యంత్రం ద్వారా ప్రత్యక్ష నిర్బంధానికి, పౌర హక్కుల అణచివేతకు పూనుకుంది. నేడు దేశంలో హిందూ రాష్ట్రాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో బిజెపి ప్రభుత్వం ప్రజలపై అదే నిర్బంధాన్ని, అణచివేతను పరోక్షంగా సాగిస్తోంది. ప్రముఖ ఇటాలియన్ కమ్యూనిస్టు నాయకుడు ఆంటోనియో గ్రాంసీ చెప్పినట్లు ప్రజలపై సాంస్కృతిక, సైద్ధాంతిక ఆధిపత్యం (హెజిమోనీ) నెలకొల్పడం ద్వారా బిజెపి-ఆర్ఎస్ఎస్ ఒక్కొక్క రాజ్యాంగ వ్యవస్థను నీరుగార్చి ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని దెబ్బతీయడం ద్వారా పౌరహక్కులను కాలరాస్తున్నది. నయా-ఉదారవాద విధానాలు, హిందూత్వ రాజకీయాల కలయికతో సాగుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలు కార్మిక, కర్షక ఇతర శ్రామిక ప్రజానీకానికి వ్యతిరేకంగా, దేశ విదేశీ కార్పొరేట్‌లకు ప్రజా ధనాన్ని దోచిపెట్టే పెట్టుబడిదారీ మార్గంలో సాగుతున్నాయి. పెట్టుబడి కేంద్రీకరణ, ఫెడరల్ వ్యవస్థకు అవకాశం లేని ఏకాండ రాజ్యాంగం లక్ష్యంగా నిరంకుశ చట్టాలు సాగుతున్నాయి. కార్మిక కోడ్‌లు, కొత్త వ్యవసాయ చట్టాలు, నూతన విద్యా విధానం లాంటి వాటి ద్వారా ప్రజాస్వామ్యాన్ని భగం చేస్తున్నారు. జిఎస్‌టి ద్వారా రాష్ట్రాల ఆర్థిక వనరులను దెబ్బగొట్టడమేగాక ఫెడరల్ వ్యవస్థ నిర్వీర్యం చేస్తోంది.

ఎమర్జెన్సీలో ఆనాడు వివిధ పార్టీల నాయకులు కూడా అరెస్టు చేయబడ్డారు. వెంకయ్య నాయుడుతోపాటు బిజెపి రామారావు అరెస్టు కాగా సోషలిస్టు పార్టీ నాయకుడిగా ఉన్న సత్యనారాయణ రెడ్డి, తరిమెల నాగిరెడ్డి తమ్ముడు తరిమెల రామదాసు రెడ్డి, భూమన్, భూమన కరుణాకర్ రెడ్డి (నక్సలైట్లు) ఇలా అనేకమంది మన రాష్ట్రంలో అరెస్టు చేయబడ్డారు. ఆనాడు వివిధ రాజకీయ పార్టీల పీక నొక్కి ప్రజాస్వామ్యాన్ని దెబ్బదీస్తే ఈనాడు కార్మికులు, రైతులు, విద్యార్థులు-ఒక్క మాటలో చెప్పాలంటే అన్ని జీవన రంగాల్లో బిజెపి తన మత భావజాలంతో పౌరసత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని దెబ్బదీస్తోంది. ఆందోళన చేసే వారి హక్కుల్ని హరించి కార్పొరేట్లకు కొమ్ముగాస్తోంది.

ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా సిపిఐ(ఎం) పోరాటం

వర్గ పోరాట సిద్ధాంతానికి కట్టుబడ్డ పార్టీలకు పాలకవర్గాల నిర్బంధాన్ని బట్టి పార్టీ నిర్మాణం ఉంటుంది. ఎమర్జెన్సీ ప్రకటించగానే సిపిఐ(ఎం) తన నిర్మాణాన్ని రహస్య కార్యకలాపాలకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరించింది. పార్టీ శాఖల్ని, కమిటీల్ని రహస్య కార్యకలాపాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. ప్రభుత్వం సెన్సారు విధించి స్వతంత్ర మీడియా పీక నొక్కితే కమ్యూనిస్టులు వివిధ మార్గాల్లో సెన్సారు నిబంధనలను అధిగమించి ఎమర్జెన్సీ వ్యతిరేక సందేశాల్ని ప్రజలకందించారు. ప్రజా సమస్యలేకాక నిరంకుశ ఎమర్జెన్సీ పాలనకు వ్యతిరేకంగా వివిధ రూపాల్లో గొంతెత్తి చాటారు. కరపత్రాలు, రహస్య సమావేశాలతో ప్రారంభమై అడపాదడపా సమ్మెలు, ఆందోళనల వరకు సాగించింది. మరోవైపు ఇందిరాగాంధీ ప్రకటించిన 20 సూత్రాల కార్యక్రమంలో 'అభ్యుదయాన్ని' చూసిన సిపిఐ దానిననుసరించి కాంగ్రెస్‌ను బలపర్చింది. బిజెపి కార్యకర్తలు అక్కడక్కడా అరెస్టయినా ప్రజాస్వామ్య పునరుద్ధరణకు జరిగిన ఉద్యమాల్లో లేరు. కార్మిక హక్కులు, రైతాంగ సమస్యలు వారికి పట్టలేదు. ఆ కాలంలోనే సంజయ్ గాంధీ అరాచకాలపై "రాజు వెడలె రవితేజములలరగ" అంటూ పార్టీ రాసిన కరపత్రాన్ని సికింద్రాబాద్‌లో పంచుతుంటే జయప్రకాష్ అనే విద్యార్థి నాయకుడిని పోలీసులు అరెస్టు చేసి జైల్లో కుక్కారు. ఇలా ఎన్నో చోట్ల నిర్బంధాన్ని ఎదుర్కొన్నా ఎమర్జెన్సీ పాలన ఎంతో కాలం సాగదని విశ్వాసాన్ని చాటింది సిపిఐ(యం).

సైద్ధాంతిక-సాంస్కృతిక ఆధిపత్యం

బిజెపి నేడు అధికారం లోకి వచ్చిందంటే అది కార్మిక వర్గ పోరాటాల ద్వారానో, రైతాంగ, ఇతర ప్రజల పోరాటాల ద్వారానో కాదు. హిందూత్వ రాజకీయాల ద్వారా ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చింది. అది ప్రధానంగా సాంస్కృతిక రంగంలో ప్రజలపై సాంస్కృతిక, సైద్ధాంతిక ఆధిపత్యం (హెజిమోనీ) సాధించడం ద్వారా గెలిచింది. పౌరసత్వ సవరణ చట్టం, ఎన్ఆర్‌సి, జమ్మూ-కాశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే 370 అధికరణం రద్దు, బాబ్రీ మసీదు కూల్చివేసి రామాలయ నిర్మాణం, గోవధ నిషేధం, లవ్-జిహాద్, మత మార్పిడులు, పాకిస్తాన్‌తో కయ్యం వంటి అనేక అంశాలను ఉపయోగించి మెజారిటీ హిందువులను సమీకరించడానికి ప్రయత్నించింది. విద్యారంగంలో మత భావజాలాన్ని, జాతీయ దురహంకారాన్ని చొప్పించింది. భావోద్వేగ సమస్యలను ఉపయోగించుకుని అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం క్రమంగా భారత రాజ్యాంగాన్ని వమ్ము చేసి ఎమర్జెన్సీని తలపించే చర్యలకు పాల్పడుతోంది. న్యాయ వ్యవస్థ, ఎన్నికల కమిషన్, ఎన్ఐఏ, సిబిఐ లాంటి కేంద్ర సంస్థల స్వతంత్రతను, చివరికి సైన్యం యొక్క స్వతంత్రతను కూడా నీరుగార్చి ప్రజాస్వామ్యాన్ని దెబ్బదీస్తున్నది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, అటవీ హక్కుల చట్టం, కార్మిక కోడ్‌ల పేరుతో తెచ్చిన సవరణలు, రైతు కొత్త చట్టాలు, విద్యుత్ చట్ట సవరణలు ఇలా అన్ని వ్యవస్థల్లో బిజెపి జొరబడి ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం తెచ్చింది. సమాచార హక్కు చట్టాన్ని నీరుగార్చింది. ఈ విధంగా నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీలో రాజ్యాంగ యంత్రం ద్వారా నిరంకుశ చర్యలకు పూనుకుంటే నేడు బిజెపి ప్రభుత్వం మతతత్వాన్ని ఉపయోగించి నిరంకుశ చర్యలకు పాల్పడుతున్నది.



గ్రాంసీ చెప్పిన విషయాలు గుర్తుంచుకోవాలి

ఇటాలియన్ విప్లవకారుడు "ఆంటోనియో గ్రాంసీ" తన జైలు జీవితంలో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మరింత సుసంపన్నం చేశాడు. బిజెపి మతతత్వంపై పోరాటంలో కమ్యూనిస్టులకు ఆయన చెప్పిన విషయాలు ఎంతగానో తోడ్పడతాయి. పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోసి కార్మికవర్గ రాజ్యాన్ని నెలకొల్పాలంటే 'ఆర్థిక సంక్షోభాలు వస్తేనే సరిపోదని గ్రాంసీ బలంగా వాదించాడు. ఆర్థిక సంక్షోభాలు మాత్రమే పీడిత వర్గాల పోరాటాల వైపు ప్రజలను నెట్టవు. బలమైన పోరాటాలు మాత్రమే బూర్జువా వర్గపు ధైర్యాన్ని సడలించలేవు. రాజకీయాలు మాత్రమే వ్యూహాత్మకంగా విజయాలకు అవకాశాలు కల్పిస్తాయి' అని ఆయన పేర్కొన్నారు. గ్రాంసీ దృష్టిలో రాజకీయ పోరాటాలు అంటే వర్గ ఆధిపత్యంకోసం జరిగే పోరాటాలు. కేవలం ఆర్థిక రంగంలోనే కాకుండా ప్రజల సాంస్కృతిక, సామాజిక, సైద్ధాంతిక జీవన రంగాలన్నిటిలోనూ పోరాటం జరిగినప్పుడే మతోన్మాద భావజాలాన్ని ఓడించగలం. ఎమర్జెన్సీ నిరంకుశ పరిపాలనను మననం చేసుకోవడం అంటే నేటి బిజెపి పాలనలో వ్యవస్థలు ఒక్కొక్కటిగా మత, జాతీయ దురహంకారం ప్రభావంలోకి జారిపోకుండా పోరాడాలి. ఇదే ఈరోజు నిజమైన మన కర్తవ్యం.

వర్గపోరాటం ప్రాధాన్యత

ఎమర్జెన్సీ నిరంకుశత్వాన్ని ఆనాడు కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఎదుర్కోగలిగిందంటే దాని వర్గ రాజకీయాలే కారణం. ఆ మాటకొస్తే జాతీయోద్యమ రోజుల్లోగానీ, ఎమర్జెన్సీకి ముందు బెంగాల్‌లో కాంగ్రెస్ సాగించిన సెమీ ఫాసిస్టు టెర్రర్‌ను ఎదుర్కోవలసి వచ్చినప్పుడుగానీ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కి తోడ్పడిన అంశం వర్గ పోరాట రాజకీయాలే. విశాఖపట్నంలో జరిగిన సిపిఐ(ఎం) 21వ మహాసభ గత 25 ఏళ్ల అనుభవాలను సమీక్షించి వర్గ పోరాట రాజకీయాల ప్రాధాన్యతను నొక్కి చెప్పింది. హైదరాబాదులో జరిగిన 22వ మహాసభ దాన్ని పునరుద్ఘాటించింది. పార్టీ రాజకీయంగా విస్తరించాలంటే స్వతంత్ర కృషి చేస్తూ 'వామపక్ష ప్రజాతంత్ర శక్తులను సమీకరించడానికి వర్గ పోరాటాలకు ప్రాధాన్యత ఇవ్వాలి' అని పిలుపునిచ్చింది. 'ప్రజాపంథాను అమలు చేసి ప్రజాపునాది పెంచాలంది. 'మతోన్మాద, నయా-ఉదారవాద, తిరోగమన వాదాలకు వ్యతిరేకంగా సైద్ధాంతిక పోరాటం చేయాలని' నిర్దేశించింది.

కర్తవ్యం

ఆర్థిక సంక్షోభం ముదిరితే దోపిడీ వర్గాలు శ్రామిక ప్రజలమీద మరింతగా భారాలు మోపుతాయి. తమకు తాము ప్రయోజనం పొందడానికి కొత్త కొత్త చట్టాలు తెస్తాయి. ఇలా వారు తీసుకుంటున్న ప్రతి చర్యా మరింత సంక్షోభానికి కారణమవుతుంది. ప్రజలు మరిన్ని ఇక్కట్లకు గురవుతారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వం అమలుజేస్తున్న ప్రతి చర్య దీనినే విదితం చేస్తోంది. బిజెపి-ఆర్ఎస్ఎస్ మతోన్మాద భావజాలాన్ని, కార్పొరేట్ కొమ్ముగాసే ప్రయివేటీకరణ విధానాల్ని ఏకకాలంలో ఎదిరించే కర్తవ్యం ఈ రోజు మన ముందుండాలి. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో ఏకకాలంలో ప్రత్యామ్నాయ విధానాల కోసం పోరాటం జరగాలి. అప్పుడే ప్రజాస్వామ్య, లౌకిక శక్తులన్నిటికీ సహకరించే శక్తి సమకూరుతుంది.

## కౌలు రైతులు సీసీఆర్సీ కార్డులు పొందాలి:ఏవో నాగరాజు



ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం ),జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: కౌలు రైతుల సంక్షేమాన్నికి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న (సీసీఆర్సీ) పంటసాగుదారుల హక్కు పత్రాలతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.సోమవారం మండల పరిధి లో ఖాజీపాలెం గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రంలో సీసీఆర్సీ కార్డుల పై రైతులకు అవగాహన గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కౌలు రైతు ఋణ అర్హత కార్డులు వలన పంట ఋణాలు, వైఎస్సార్ ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీ పథకం, రైతుభరోసా వంటి ప్రయోజనాలు పొందే వీలుంటుందన్నారు.పంట సాగు హక్కు పత్రం కౌలు రైతు పొందడంతో భూమి యజమానికి ఎటువంటి నష్టం జరుగదన్నారు.సీసీఆర్సీ కార్డు కాల పరిమితి 11 నెలలు మాత్రమే ఉంటుందని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల పథకాలు, రాయితీలు కౌలు రైతులు పొందాలంటే తప్పనిసరిగా సీసీఆర్సీ కార్డులు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష – ప్రసన్న కుమార్, వైయస్సార్ సిపి నాయకులు కూసంపూడి దేవేంద్ర రాజు,%ఖువశీ% సుదర్శన్,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### వినుకొండ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ నాగరాజు మాదిగ



వినుకొండ, జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: వినుకొండ నియోజకవర్గంలో మాదిగ దండోరా ఎంఆర్పిఎస్ 27వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ లు ఘనంగాగ్రామా గ్రామాల్లోఘనంగా జరుపుకోవాలని వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జి చిరు గూరి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మీడియా సమావేశంలో నాగరాజు మాదిగ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 26 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జులై 7న తేదీన ఎమ్మార్పీఎస్ 27వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా వినుకొండ ఐదు మండలాల్లో గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణలు జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వినుకొండ కన్న మాదిగ, టౌన్ ఇన్చార్జి మల్లవరపు రాజశేఖర్ మాదిగ ,శావల్యాపురం మండల ఇన్చార్జి పోట్లూరు శ్యాం మాదిగ, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు మురికిపూడి బెంజిమెన్ మాదిగ, ఈపూరు మండలం ఇన్చార్జి కాకాని సుధాకర్ మాదిగ, మందార సువర్ణ కుమార్ మాదిగ, మంద అంజిబాబు మాదిగ, గండి రవితేజ మాదిగ, లక్కీ పోగు సత్యం మాదిగ, కలుపు కూరి ఏసోబు మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలుకుల నివారణ కార్యక్రమం పై అవగాహన



పిట్టలవానిపాలెం,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు తమ పంట ముందస్తుగా కాపాడుకునేందుకు ఎలుకలను నివారించాలని విఏఏ ప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని కోమలిలో గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి అధ్యక్షతన సామూహిక ఎలుకుల నివారణ కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాల్లో ఎలుకుల ఉద్రీతిని తగ్గించేందుకు ప్రతి రోజూ పొలంలోని బోరియలు లేకించి వాటిని మట్టిలో కప్పివేయలని అన్నారు.ఆ మందు బోరియల వద్ద నుకాలు, నూనె కలిపి పెట్టడం ద్వారా ఎలుక తిని ఒకటి రెండు రోజుల్లో చని పోతుందని చెప్పారు. అనంతరం ఎలుకుల నివారణ కు కావాల్సిన నూకలు, నూనె రైతులు వద్ద సేకరించి మందును కలిపి రైతులకు ఇవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుయువత మరియ తెలుగు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన

సత్తైనపల్లి, జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: నిరుద్యోగ సమస్య మరియు జాబ్ క్యాలెండర్ పై నిరసన కార్యక్రమంలో భాగంగా చలో కలక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని ప్రభుత్వం నీరుకార్చేందుకు ముందస్తు అక్రమ అరెస్ట్ చేసిన టి. ఎన్. ఎస్. ఎఫ్. మరియు తెలుగు యువత నాయకుల నిరసన దీక్ష కు పట్టాభిపురం స్టేషన్ కి వెళ్లి మద్దతు తెలియచేసిన లిసత్తెనపల్లి యువ నాయకులు మన్నెం శివ నాగ మల్లేశ్వరరావు (మల్లి బాబు) గారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, గుంటూరు పార్లిమెంట్ టి. ఎన్. ఎస్. ఎఫ్. అధ్యక్షుడు మన్నవ వంశీ,తెలుగు యువత ఉప్పల రామారావు, రాయపాటి అమృత్, రామ బ్రహ్మం, ధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.



# నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పివి శతజయంతి



నరసరావుపేట, జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావు పేట పార్లమెంటరీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు డీసీసీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యము లో, పి.వి నరసింహారావు శత జయంతి వేడుకలు సోమవారం ఘ నంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ భారతదేశ ప్రధాన మంత్రి పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకేఒక్క తెలుగు వాడు. పీవీ గా ప్రసిద్ధుడైన అతను బహుభాషావేత్త, రచయిత. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సం స్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకున్న వ్యక్తి అని అన్నారు.1957 లో శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పివి రాష్ట్రమంత్రి గా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో పీవీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో భారత రాజకీయ, ఆర్థిక, సామాజిక వ్యవస్థలలో ఎన్నో గొప్ప మలుపులు, పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఎన్నో అవినీతి ఆరోపణలు ప్రభుత్వాన్నీ, పీవీని చుట్టుముట్టాయి. దివాలా తీసే స్థాయికి చేరుకున్న ఆర్థికవ్యవస్థకు పునరుజ్జీవం కల్పించేందుకు, సంస్కరణలకు బీజం వేసాడు. తన ఆర్థికమంత్రి, మన్మోహన్ సింగ్‌కు స్వేచ్ఛనిచ్చి, సంస్కరణలకు ఊతమిచ్చాడు. ఆ సంస్కరణల పర్యవసానమే, ఆ తరువాతి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ సాధించిన అద్భుతమైన అభివృద్ధి. అందుకే పీవీని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పేర్కొంటారు. పంజాబు తీవ్రవాదాన్ని విజయవంతంగా అణచివేసిన ఘనత పీవీ ప్రభుత్వానిదే కాశ్మీరు తీవ్రవాదులు ప్రముఖులను అపహరించినపుడు వారి డిమాండ్లకు లొంగకుండా ప్రముఖులను విడిపించిన ఘనత కూడా పీవీదే.ప్రభుత్వాన్ని దేశాభివృద్ధి కోసం పూర్తికాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం. అని ఆయన కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పార్టీ నాయకు కార్యకర్తలుకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆర్. శ్రీనివాస రావు, జిల్లా నాయకులు ఎస్.ఎం. బాషా,సీదా కృష్ణారావు,రవి, దేవానంద్,కొండలు,కాజ, రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తాం: ట్రాఫిక్ ఎస్ఐ వేణుగోపాలరావు



నరసరావుపేట,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తామని నర్సరావుపేట ట్రాఫిక్ ఎస్ఐ వేణుగోపాల్ అన్నారు ..సోమవారం పట్టణంలోని వ్యాపార సముదాయాల సంస్థల వారి తో మాట్లాడుతూ కరోనా నిబంధన లను వివరించారు. ట్రాఫిక్ ఎస్సై వేణుగోపాల్ రావు మాట్లాడుతూ కోవిడ్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోవిడ్ నివారించాలంటే అందరి కృషి చేయాలని అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా కోట సెంటర్ లోని పలు దుకాణాలు తెరిచి ఉండటం గమనించి అసహనం వ్యక్తం చేస్తూ ఐదు గంటల కల్లా వ్యాపార సంస్థలను మూసి వేయాలన్నారు .ఆయన స్వయంగా షాపులను సందర్శించి కౌన్సిలింగ్ ఇచ్చి షాపులను మూయించారు. ఎవరైనా ప్రభుత్వం నిర్దేశించిన సమయం కంటే షాపులు తెరిచి ఉంటే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా కేసులు తగ్గుతున్న అందరూ అప్రమత్తంగా ఉండాలని అనవసరంగా బయటకు వచ్చి కరోనా వ్యాధి వ్యాపించడానికి అవకాశం ఇవ్వకూడదని అత్యవసరమైతే తప్ప బయటకు రావాలని, తగు జాగ్రత్తలు తీసుకొని భౌతిక దూరం అందరు పాటించి శాని టై జేసన్, డబల్ మాస్కు ధరించి ప్రతి ఒక్కరు కోవిడ్ నిబంధనలు పాటిస్తే కోవిడ్ వ్యాధిని సంపూర్ణంగా అరికట్టగలం అన్నారు.

## పెరిగిన ధరలపై ఇక పోరాటమే:కాంగ్రెస్

విజయవాడ,జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: పెట్రోల్, నిత్యవసర వస్తులు సహా సమాన్య జనజీవనానికి ఇబ్బంది కలిగించే విధంగా పెరుగుతూ పోతున్న అన్ని ధరలపై పోరాటం చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ ఉమెన్ చాందీ అన్నారు. సోమవారం ఏపా కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం అయింది. ఈ సమావేశంలో ధరల పెరుగుదలపై పోరడాలని ఏఐసీసీ స్థాయిలో నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. ధరల భారంపై జిల్లాలలో సైకిల్ యాత్ర చేయనున్నట్లు.. జులై 7 నుంచి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసనలు తెలపనున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. కాంగ్రెస్ పునర్నిర్మాణం దిశగా ఇకపై కార్యక్రమాలు చేపడతామని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదాకు కట్టుబడి ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

## కంటెపూడిలో వైఎస్సార్ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



సత్తైనపల్లి, జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి మండలం కంటేపూడి గ్రామంలో ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ అనుపమ అంజలి ఎమ్మెల్యే అంబటి రాంబాబు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తో కలిసి పరిశీలించారు.అనంతరం కోమెరపూడిలో నూతన గృహనిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబటి రాంబాబు మాట్లాడుతూఇళ్ల నిర్మాణం చేపట్టే వారికి త్వరితగతిన బిల్లులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు...ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయంను సందర్శించిన ఎంపీడీవో



రాజుపాలెం, జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి:రాజుపాలెం మండలం అంచులవారి పాలెం గ్రామంలో నిర్మాణం లో ఉన్నటువంటి రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం లను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న రాజుపాలెం మండలం లిఎంపీడీవోలి లిశ్రీనివాసరావులి గారు, లిఏఈలి లివీరస్వామిలి గారు, సర్పంచ్ లిఅంచులలి లిరామాంజనేయులులి గారు, ఎంపీటీసీ అభ్యర్థి హరి నాగేశ్వర రావు గారు, వేపూరి స్వామి శంకర్రావు గారు, అంచుల శ్రీ హరి బాబు, తవిటి భాస్కరరావు ,సెక్రెటరీ ముక్తార్ గారు, ఇంజనీర్ అసిస్టెంట్ రాంబాబు మరియు తదితరులు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ఉద్యోగాల భర్తీకై నూతన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి:ఏఐఎస్ఎఫ్ ఏ ఐ వై ఎఫ్ డిమాండ్




ఒంగోలు జూన్ 28 (ప్రజా పాలన) :రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాల భర్తీకై నూతన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యం లో సోమవారం ఒంగోలు లోని కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో పలు శాఖల్లో 2.35,794 ఉద్యోగ ఖాళీలున్నాయని ఆర్థికశాఖ చెబుతోందని అన్నారు. ఏపీ లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడచిన పిదప ఇటీవల కేవలం 10,143 ఉద్యోగాల భర్తీకి అత్యంత ఆర్భాటంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని ఆయన విమర్శించారు. ఏపీలో పోటీ పరీక్షలకు లక్షలాది మంది నిరుద్యోగుల భవిత ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ తో ఆగమ్యగోచరంలో పడిందని విమర్శించారు.జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లను కూడా ఉద్యోగస్తులుగా ప్రభుత్వ ప్రకటనలలో చూపుతున్నారని అన్నారు.కేవలం నెలకు రు.5 వేల గౌరవ వేతనం పై పనిచేసే వాలంటీర్లు ఉద్యోగన్తులెందుకవుతారు. వాలంటీర్లు తమకు జీతాలు పెంచాలని కోరితే వారిని సేవకులుగా ప్రస్తావించిన మీరు ఇప్పుడు వారిని కూడా ఉద్యోగస్తులుగా ప్రస్తావించడం ఏమిటి. అని ప్రశ్నించారు. గత రెండేళ్ల పాలనలో 6,03,756 ఉద్యోగులను భర్తీ చేశామని గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏ ఏ శాఖల్లో, ఏ ఏ విభాగాల్లో ఎన్నెన్ని ఉద్యోగాలను భర్తీ చేసిందో పూర్తి వివరాలతో సహా శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ ఐ వై ఎఫ్ జిల్లా ఉపధ్యక్షుడు పి, సుబ్బారావు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వర్ధన్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రం లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాల భర్తీకి నూతన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఇ.గోపీచంద్,సిహెచ్ పవన్ కళ్యాణ్, పి సాయి, ఎస్ రవి ఏఐవైఎఫ్ నాయకులు మీరా వలి,ఎం వెంకటేశ్వర్లు, సూరి,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె.ఎఫ్.బాబు తదితరులు పాల్గొన్నారు. అక్రమ అరెస్టులకు కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వస్తున్న ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ నాయకులను అక్రమంగా పోలీసులు నిర్బంధించటాన్ని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు తీవ్రంగా ఖండించారు .కందుకూరు లో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆనంద్ మోహన్ కందుకూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే, హరి బాబు బి, చంద్రమోహన్ తో పాటు మరో ఎనిమిది మందిని, దర్శి లో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కరుణానిధి మరి కొంతమంది నాయకులను పోలీసులు నిర్బంధించడం ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనమని వారు విమర్శించారు. అరెస్టులు వల్ల ఉద్యమాన్ని ఆపలేరని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మారెడ్డి రామాంజనేయులు ఏ ఐ వై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి, సుబ్బారావు లు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఖరీఫ్ పనులుకు అంతా సిద్ధం

కాకినాడ, జూన్ 28, :గోదావరి నది ఆవాసిత ప్రాంతాల్లో స్థానికంగా కురిసిన వర్షాల వల్ల గోదావరి నది ఎర్రబడింది.. గోదావరి నదికి వరదల పోటు ఈ సీజన్‌లో ఇంకా ఎదురు కాలేదు. ధవళేశ్వరం బ్యారేజి వద్ద 10.50 అడుగుల నీటి మట్టం నమోదైంది. పాండ్ లెవెల్ 13.87 మీటర్లు స్థిరీకరించారు. మొత్తం మూడు డెల్టాలకు 11,400 క్యూసెక్కుల జలాలను విడుదల చేశారు. 17,785 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదైంది. భద్రాచలం వద్ద 8.2 అడుగులు నమోదైంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజి 175 గేట్లు మూసి వేశారు. సెంట్రల్ డెల్టాకు 2,000 క్యూసెక్కులు, ఈస్ట్రన్ డెల్టాకు 3,200, వెస్ట్రన్ డెల్టాకు 6,000 క్యూసెక్కుల జలాలను విడుదల చేస్తున్నారు. కుంట వద్ద నీటి మట్టం సోమవారం రాత్రికి 40 సెంటీ మీటర్ల చొప్పున పెరుగుదల కన్పించింది. స్థానికంగా కురిసిన వర్షాల వల్ల గోదావరి నదిలో నీరు ఎర్రబడింది. మరో రెండు మూడు రోజుల పాటు నీటి లభ్యత మరింత పెరిగే అవకాశం వుందని అంచనా వేస్తున్నారు. ఇదిలా వుండగా సీలేరు నుంచి కూడా జలాలు గోదావరి నదిలో కలుస్తున్నాయి. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి జలాలను గత 19వ తేదీ నుంచి తోడుతున్నారు. దీంతో కృష్ణా డెల్టాలో కూడా ఖరీఫ్ పనులు ఊపందుకున్నాయి. అదే విధంగా గోదావరి జిల్లాల్లో ఖరీఫ్ పనులు వేగం పుంజుకున్నాయి. అయితే జిల్లాలో జూలై నెలాఖరుకల్లా నాట్లు పూర్తిచేయాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ చేపట్టారు. ఖరీఫ్‌కు అవసరమైన ఎరువులు కూడా సిద్ధంగా వున్నాయని చెబుతున్నారు. వాతావరణం అనుకూలించింది కాబట్టి సకాలంలో వ్యవసాయ పనులు పూర్తిచేసి నిర్దేశిత మూడు పంటల విధానానికి రైతులంతా సహకరించాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. అయితే జిల్లాలో కొన్ని కాల్వల పరిధిలోని శివారు ప్రాంతాలకు నీరు అందని వైనం కన్పిస్తోంది. సామర్లకోట కెనాల్ పరిధిలో ఈ పరిస్థితి అధికంగా కన్పిస్తోంది. దీనికి ప్రధాన కారణంగా అక్కడ పూడిక తీత, ఆధునీకరణ పనులు జరుగుతుండటం వల్ల నీరు అందని స్థితి కన్పిస్తోందంటున్నారు. దీంతో కొన్ని చోట్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. నీటిని కాల్వ సామర్థ్యం మేరకు విడుదల చేసినట్టు జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. వ్యవసాయ పనులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సకాలంలో నిర్ధేశిత ఖరీఫ్ కార్యాచరణ పూర్తి చేయాలనే ముందస్తుగా నీటిని విడుదల చేశామని జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. ఏదేమైనప్పటికీ గోదావరి జిల్లాల్లో ఖరీఫ్ పనులు ఊపందుకోవడం, గోదావరి ఎర్రబడ్డంతో అంటే నీటి లభ్యత అధికం కావడంతో మెట్ట ప్రాంతంలో కూడా పనులు జోరుగా సాగుతున్నాయి.

## రైతుల కోసం అద్దెకు యంత్రాలు

ఏలూరు, జూన్ 28, :రైతుకు సాగు వ్యయం తగ్గించేందుకు ప్రభుత్వం అద్దెకు ఆధునిక యంత్రాలు అందించే కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిల్లో ఎనిమిది రకాల యంత్రాలను అందుబాటులో ఉంచింది. జిల్లాలోని నాలుగు ప్రాంతాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిని రైతులు వినియోగించుకుని అద్దె చెల్లించాల్సి ఉంటుంది. బయట మార్కెట్లో ధరలతో పోల్చుకుంటే అద్దె చాలా తక్కువగా ఉంటుంది. నారుపోసిన దగ్గర్నుంచి కోత కోసేవరకు ఎకరానికి మొత్తం వ్యయం రూ. 8 వేలు అయ్యేలా ఈ యంత్రాలకు ధరలు నిర్ణయించార.జిల్లాలోని తాడేపల్లిగూడెం, చింతలపూడి, మార్టేరు, ఉండ్రాజవరంలలో ఈ అద్దెకిచ్చే కేంద్రాలను గతేడాది ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో రోటోవీటర్‌తో కలిపి ఉన్న రెండు ట్రాక్టర్లు, ఆరు వరసలు, నాలుగు వరసలు నాట్లు వేసే యంత్రం, ట్రేలు, వరికోత యంత్రం, కలుపుతీసే యంత్రం, నేల చదును చేసే యూనిట్, విత్తనాలు నాటే యంత్రం ఇలా రూ. కోటి విలువ చేసే వాటిని ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. రైతులు వినియోగించడమే తరువాయి. కోరమాండల్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. వీటి నిర్వహణ బాధ్యత ఆ సంస్థ మార్కెటింగు ఆఫీసర్లు చూస్తున్నారు. రైతులు వీరిని సంప్రదిస్తే యంత్రాలను అద్దెకు ఇస్తారు. గత రబీసీజనులో ఈ నాలుగు ప్రాంతాల్లో పలువురు రైతులు వీటిని వినియోగించుకున్నారు.సాగు వ్యయం భారం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉండే యంత్రాలను వినియోగించుకోవడం ద్వారా ఎకరంలో రూ. 8వేలు ఖర్చుతో సాగు సాగేలా ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం కూలీల భారం బాగా పెరిగిపోయింది. సమయానికి కూలీలు దొరక్క కాడి వదిలేసే పరిస్థితిలో రైతులు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో యంత్రాల వినియోగం అవసరం ఉంది. దానికితోడు జిల్లాలో వరిసాగు చేసేది ఎక్కువగా కౌలు రైతులే. వీళ్లు యంత్రాలను కొనుగోలు చేసుకోలేరు కాబట్టి ప్రభుత్వం ఈ కేంద్రాలను ప్రవేశపెట్టింది.

## కాంట్రాక్టు నర్సులకు భీమా ఇవ్వండి : ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్28: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో విధులు నిర్వహిస్తూ , దురదృష్టవశాత్తూ కరోనా బారినపడి చనిపోయిన ప్రభుత్వ నర్సులతోపాటు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ నర్సులకు కూడా ప్రభుత్వం పథకాన్ని వర్తింపజేయాలి అని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సెస్ ఆసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు డి.మంజులాదేవి,జనరల్ సెక్రటరీ ఆర్.శివకుమారి విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు సోమవారం నాడు అసోసియేషన్ రాష్ట్ర నేతలు ఒక ప్రకటన విడుదల చేస్తూ కరోనా కష్ట కాలంలో ప్రభుత్వ నర్సులతో పాటు కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ నర్సులు సేవా భావంతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ లో వైద్యరంగానికి అత్యధికంగా ఉద్యోగాలు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా పథకాన్ని ప్రభుత్వాస్పత్రుల నర్సులతోపాటు కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ సర్సులకు కూడా అమలు చేయాలని కోరారు . కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ వారందరికీ వేతనాలు పెంచాలని , వారిని రెగ్యులర్ చేయాలని డిమాండు చేశారు.అవుట్ సోర్సింగ్ , కాంట్రాక్టు నర్సుల సమస్యల పరిష్కారానికిగాను ఒక కమిటి వేసేందుకుగాను జగన్ ఆదేశించాలన్నారు.కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ టీఎస్ రద్దుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ , కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ సర్సులకు ప్రభుత్వం ఆరోగ్యభద్రత కల్పించాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కారుణ్య నియామకం ఇవ్వాలని , వారికి అన్ని విధాలా చేయూత నివ్వాలని ముఖ్యమంత్రి జగన్ కి,వైద్యారోగ్యశాఖ మంత్రి ఆళ్ల నానికి విజ్ఞప్తి చేశారు . రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వైద్య , ఆరోగ్య సిబ్బంది . ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా వారి డిమాండ్ల సాధన కోసం ఆందోళనలకు శ్రీకారం చుట్టారన్నారు . జీవో 64 రద్దు చేయాలని కోరుతూ వివిధ వైద్య , ఆరోగ్య సంఘాలు ఆందోళనకు దిగాయని సమస్యల పరిష్కారానికి ప్రభ్యుం దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ముంచుకొస్తున్న వ్యాధులు

అనంతపురం, జూన్ 28, :నైరుతి రుతుపవనాలతో వర్షాలు ప్రారంభమయ్యాయి. వేసవి కాలం వెళ్లి వానలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ తరుణంలో వ్యాధులు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు విజృంభించనున్నాయి. వైరల్ ఫీవర్స్‌తో పాటు మలేరియా, డెంగీ, స్వైన్ ఫ్లూ, ఫైలేరియా, గ్యాస్ట్రో ఎంటరైటిస్, టైఫాయిడ్ వంటి వాటికి గురయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా జ్వరాల బాధితులు పెరుగుతున్నారు. వీరితో పాటు శ్వాస కోశ సంబంధ వ్యాధులు, గొంతు సంబంధ వ్యాధుల బారిన జనం పడుతూ ఆస్పత్రుల్లో చేరుతున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా మొత్తం 80 పిహెచ్‌సీలు, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలోని వైద్య విభాగాల్లో ఇప్పటికే ప్రజలను చైతన్య పర్చే కార్యక్రమాలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారంతో పాటు కరపత్రాల ద్వారా కూడా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రచారం చేపడుతోంది. ముఖ్యంగా పారిశుద్ధ్యం పాటించడంలోనూ, పరిశుభ్రమైన, కాచి వడబోసిన తాగునీటిని తాగడం, ఎక్కడా నీటిని నిల్వ ఉంచకుండా చూడటం, ఇళ్లలో కూడా అపరిశుభ్రత లేకుండా చూసుకోవడం, తొట్లలో, రిఫ్రిజిరేటర్లు వంటి వాటిలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చని వైద్యాధికారులు, సిబ్బంది చెబుతున్నారు. ప్రజల్లో రోగాలు, వాటి వ్యాప్తి గురించి చైతన్యపరుస్తున్నామని, ముందస్తు జాగ్రత్తలతోనే వ్యాధులు నియంత్రణ సాధ్యమని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. ఇళ్ల మధ్య చెత్తాచెదారాలు నిల్వ ఉంచడం, పశువుల పాకలు శుభ్రంగా ఉంచుకోకపోవడం, ఎరువు దిబ్బలు ఇళ్ల సమీపంలోనే వేసుకోవడం వంటి కారణాలతో దోమలు అధికంగా ఉత్పత్తయ్యే ప్రమాదని చెబుతున్నారు. జనం ముందస్తుజాగ్రత్తలు తీసుకుంటే రోగాల వ్యాప్తిని ముందస్తుగా అరికట్టవచ్చంటున్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, ఎ ఎన్ ఎంలు, పంచాయతీ సెక్రటరీల ద్వారా సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పిహెచ్‌సిల్లోనూ వైద్య సిబ్బందితో సమావేశాలు నిర్వహించారు. కాగా విశాఖపట్నం మన్యం ప్రాంతం, రంపచోడవరం ఏరియాలో ఆంత్రాక్స్ బారిన పడి వరుస మరణాలు సంభవించిన నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. హిందూపురం జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులో వైద్యం చేశారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. వ్యాధి లక్షణాలు కనిపించాయంటే తక్షణం ఐసొలేషన్ వార్డులను ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు, సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టామన్నారు. 5వేల జనాభా ఉన్న ఒక్కో హెల్త్ సబ్ సెంటర్‌కు రూ.10వేలు ఎఎన్ఎం ద్వారా నిధులు అందిస్తున్నామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో నిధుల్ని వారే వెచ్చించాల్సి ఉందన్నారు.

## వారికి రూ.10 లక్షల పరిహారం ఏమైంది?: చంద్రబాబు



అమరావతి: గోరుచుట్టుపై రోకలిపోటుగా కరోనా సమయంలోనూ పన్నులు పెంచారని మాజీ సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు దారులందరికీ రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవాళ చంద్రబాబు ఆధ్యక్షతన టీడీపీ ముఖ్యనేతల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కరోనా మృతులకు చంద్రన్న బీమా ఉంటే 10 లక్షల పరిహారం వచ్చి ఉండేదన్నారు. పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి బకాయిలను చెల్లించాలని చెప్పారు. ఉద్యోగాల కోసం అడిగితే యువతను అరెస్ట్ చేస్తారా? అని ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితులకు రూ.10 లక్షల పరిహారం ఏమైందన్నారు. అలాగే 45 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పింఛన్ హామీ ఏమైంది? అని ప్రశ్నించారు.




## స్కెచర్స్ కోసం నటి అనన్య పాండే ప్రచారం

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : యుఎస్ ప్రధాన కేంద్రంగా కలిగిన అంతర్జాతీయ జీవనశైలి, పెర్‌ఫార్మెన్స్ ఫుట్ వేర్ బ్రాండ్ స్కెచర్స్ తమ 'ఒరిజినల్స్ కీప్ మూవింగ్' ప్రచారాన్ని మరింతగా విస్తరిస్తోంది. దీనిలో భాగంగా తమ నూతన కలెక్షన్ కోసం నటి అనన్య పాండేతో భాగస్వామ్యం చేసుకుంది. ఈ ప్రచారంలో భాగంగా భారతదేశంలో స్కెచర్స్ ఎనర్జీ రేసర్‌ను ఆవిష్కరించడంతో పాటుగా అత్యంత ప్రాచుర్యం పొందిన స్కెచర్స్ డి లైట్స్ ను స్త్రీలతో పాటుగా పురుషులకు సైతం విడుదల చేయనుంది. అనన్యతో కలిసి ఎనర్జీ రేసర్ తో పాటుగా డిలైట్ ను కూడా తీసుకురావడం పట్ల సంతోషంగా ఉన్నామని స్కెచర్స్ దక్షిణాసియా సీఈవో రాహుల్ వీరా అన్నారు.

## ఐటీసీ నుంచి సన్ ఫీస్ట్ ఆల్ రౌండర్ బంగాళదుంప బిస్కెట్లు




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : భారతదేశంలో అత్యధికంగా అమ్ముడయ్యే బిస్కెట్ల ఉత్పత్తిదారు ఐటీసీ లిమిటెడ్ సరికొత్త సన్ ఫీస్ట్ ఆల్ రౌండర్ బిస్కెట్లను పరిచయం చేస్తోంది. బంగాళాదుంపను బేస్ చేసుకుని ఉత్పత్తి అవుతున్న ఈ ఆల్ రౌండర్ ఆరు వేల కోట్ల రూపాయల క్రాకర్ బిస్కెట్ల మార్కెట్ విభాగంలో విప్లవాత్మకంగా అడుగుపెడుతోంది. దీనిలో ఉన్న బంగాళదుంప ఈ బిస్కెట్ కు ఒక ప్రత్యేకమైన ఆకృతిని కలిగిస్తుంది. అంతేకాదు వాటి పైన జల్లిన మసాలా వినియోగదారులకు తగినంత రుచిని ఘాటును అందిస్తుంది. ప్రొడక్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేరే మాట్లాడుతూ డార్క్ ఫాంటసీ, ఫార్మ్ లైట్ నట్స్, వేదా డైజెస్టివ్, సన్‌ఫీస్ట్ కేకర్, మరెన్నో విభిన్నమైన ఉత్పత్తులు తమ ఈ పోర్ట్ పోలియో విజయానికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు.

## లే అవుట్ లలో శంకుస్థాపనలు పూర్తి చేయాలి: డిఈ మాధవరావు



వేటపాలెం, జూన్ 28 (ప్రజాపాలన): మండల పరిధిలోని నూతనంగా కేటాయించిన అన్ని లేఅవుట్లలో లబ్ధిదారులు చేత జూలై 3 నాటికి గృహనిర్మాణాలకు శంఖుస్థాపనలు పూర్తి చేయించాలని గృహ నిర్మాణ శాఖ డిఇ మాధవరావు అన్నారు. సోమవారం మండల కాంప్లెక్స్ లోని ఐసిడిఎస్ సమావేశ మందిరంలో మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, విఆర్వో లు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహనిర్మాణాలకు కావలసిన ఉచిత ఇసుక కూడా సరఫరాకు సిద్ధంగా ఉందన్నారు. అనంతరం ఎంపిడివో కె. నేతాజి మాట్లాడుతూ గృహనిర్మాణాలు నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేందుకు ప్రతి లే అవుట్ కు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. గృహనిర్మాణాలతో పాటు ప్రతి కాలనిలో మౌలిక వసతులు కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తహసీల్దారు కెఎల్ మహేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఏఇ సుబ్బారావు, ఇవోఆర్డి షేక్ గౌస్ మొహినుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ సామాజికవర్గానికి టీటీడీ..?

తిరుమల, జూన్ 28, :తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నియామకంపై జగన్ ఆలోచనలో పడినట్లు తెలిసింది. వైవీ సుబ్బారెడ్డినే ఛైర్మన్ గా నియమించాలను కుంటే స్పెసిఫైడ్ అథారిటీని నియమించరు. పాలకమండలి నియామకంలో కొంత కసరత్తు చేయడానికి సమయం తీసుకోవడానికే జగన్ స్పెసిఫైడ్ అథారిటీని నియమించారని పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి గడువు ఈ నెల 21వతేదీతో ముగిసింది.అయితే జగన్ వెంటనే పాలకమండలి నియామకం చేపట్టలేదు. ఈసారి పాలకమండలిలో మార్పులు చేర్పులు చేయాలని జగన్ భావిస్తున్నారని తెలుస్తోంది. వైవీ సుబ్బారెడ్డి స్థానంలో క్షత్రియ సామాజికవర్గానికి చెందిన వారికి టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చే యోచనలో జగన్ ఉన్నారని చెబుతున్నారు. గతంలో వైఎస్ హయంలో కూడా కనుమూరి బాపిరాజు టీటీడీ ఛైర్మన్ గా వ్యవహరించారు. ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితుల దృష్ట్యా క్షత్రియ సామాజికవర్గానికి టీటీడీ ఛైర్మన్ ఇవ్వాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఇందుకోసం జగన్ కసరత్తులు చేస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి సంతృప్తి పడేలా మరో ముఖ్యమైన పదవిని ఇవ్వాలన్నది జగన్ ఆలోచన. ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డితో ఈ విషయాన్ని చర్చించినట్లు తెలిసింది. రాజ్యసభ అయితే కొంతకాలం వెయిట్ చేయాల్సి ఉంటుందని కూడా వైవీ సుబ్బారెడ్డికి జగన్ చెప్పినట్లు సమాచారం. ఇక టీటీడీ పాలకమండలిలో సభ్యుల నియామకంపై జాతీయ స్థాయిలో కూడా వత్తిడి వస్తున్నట్లు తెలిసింది.కేంద్రంలో అధికార పార్టీలో ఉన్న పెద్దల నుంచి కొందరి పేర్లు సిఫార్సు చేసినట్లు సమాచారం. దీంతో టీటీడీ పాలకమండలి నియామకంపై జగన్ కసరత్తులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానంతో పాటు శ్రీశైలం దేవస్థానం, మరికొన్ని నామినేటెడ్ పోస్టులను కూడా జగన్ భర్తీ చేయాలని భావిస్తున్నారు. దీనిపై సీనియర్ నేతలతోనూ జగన్ సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# అల్సర్ల అంతానికి ఆయుర్వేదమే దారి



చాలాకాలంగా బాధపడుతున్నా కొందరు తమకు అల్సర్ ఉందన్న విషయాన్నే గుర్తించరు. ఇదేదో గ్యాస్ట్రిక్ సమస్యేలే అనుకుని అలాగే ఉండిపోతారు. ఇలాంటి వారిలో అల్సర్ పెరిగిపెరిగి పెద్ద రంధ్రం బడి తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ల బారిన (పెరిటోనైటిస్) పడవచ్చు. శరీరంలోని కీలక భాగాలన్నీ దెబ్బతిని ఒక్కోసారి ప్రాణాపాయమే ఏర్పడవచ్చు. ఎవరైనా యాంటాసిడ్ మాత్రలతో కాలయాపన చేయాలనిచూస్తే అల్సర్ కేన్సర్‌గా మారే ప్రమాదమూ ఉంది. అందుకే అల్సర్ లక్షణాలు కనిపించిన మరుక్షణమే ఆయుర్వేదాన్ని ఆశ్రయిస్తే అల్సర్‌ల నుంచి శాశ్వత విముక్తిని పొందవచ్చని అంటున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ వర్ధన్. పొద్దుపొద్దున్నే అలార్మ్ క్లాక్‌కన్నా ముందుగా మీ కడుపు నొప్పి మీరు కళ్లుతెరిచేలా చేస్తుంది. రోజుకు అరడజను యాంటాసిడ్ మాత్రలు కడుపులోకి జారుతూనే ఉంటాయి. నొప్పి తగ్గినట్టే తగ్గి మళ్లీ వస్తూనే ఉంటుంది. ప్రతిరోజూ రాత్రివేళ నిద్రకు ఉపక్రమించే సమయంలో ''నా ఆహారపు అలవాట్లన్నీ సమూలంగా మార్చేసుకోవాలి. లేకపోతే నేనింక బతకలేను'' అనుకున్నాడు. అంతవరకే చూస్తే అతనిలో ఎంతో పరివర్తన వచ్చినట్లు అనిపిస్తుంది. కానీ, ఆ మరుసటి రోజున మళ్లీ మామూలే. ఫాస్ట్ ఫుడ్‌లు, మసాలా తిళ్లూ ఏ ఒక్కటీ మిస్సయిపోదు. కొంతమంది స్త్రీలు ఉపవాసాల పేరిట, ఒక్కపొద్దుల పేరిట, పని ఒత్తిళ్ల పేరిట ఎంతో మంది వారానికి నాలుగు రోజులు వేళకు భోంచేయక ఈ అల్సర్ బారిన పడుతుంటారు. రాత్రివేళ కూడా వదలని నిరంతరపు కడుపు నొప్పితో నిద్రలేమి సమస్య మొదలవుతుంది. దీంతో మొత్తం జీవక్రియల్లోనే తేడా వస్తుంది.

**ఎందుకిలా?**

అల్సర్లు రెండురకాలు. వాటిలో ఒకటి జీర్ణాశయంలో వచ్చే గ్యాస్ట్రిక్ అల్సర్. రెండవది చిన్నపేగులో వచ్చే డియోడినల్ అల్సర్. ఈ రెండింటినీ కలిపి పెప్టిక్ అల్సర్ అంటారు. మనం తీసుకునే ఆహార పదార్థాలు జీర్ణం కావడానికి రోజూ చేసే భోజనవేళల్లో శరీరం హైడ్రోక్లోరిక్ ఆమ్లాన్ని విడుదల చేస్తూ ఉంటుంది. ఈ ఆమ్లం ఆహారాన్ని అత్యంత సూక్ష్మభాగాలుగా విడదీస్తుంది. దీనికితోడు పెప్సినోజిన్ అనే ఆమ్లం కూడా ఈ ప్రక్రియలో పాలుపంచుకుంటుంది. జీర్ణాశయంలో పేగుల్లో మ్యూకస్ మెంబ్రేన్ అనే పల్చటి పొర ఉంటుంది. వేళకు భోంచేస్తే ఆమ్లాలు ఆ ఆహారాన్ని విభజించే పనిలో పడతాయి. భోజనం చేసినా, చేయకపోయినా ఆ నిర్ధిష్టవేళల్లో విడుదల అయ్యే ఆ ఆమ్లాలు ఒకవేళ ఆ సమయంలో ఏమీ తినకపోతే, లోపలున్న మ్యూకస్ మెంబ్రేన్‌ను దెబ్బ తీస్తాయి. ఈ పరిస్థితి ఎక్కువ కాలం ఇలాగే కొనసాగితే, దెబ్బతిన్న మ్యూకస్‌మెంబ్రేన్‌ను హెచ్-పైలోరి అనే బ్యాక్టీరియా ఆ భాగాన్ని ఆవహించి అల్సర్ అయ్యేలా చేస్తుంది. ఈ అల్సర్ ఎక్కువ కాలం అలాగే కొనసాగితే అది కేన్సర్‌గా మారే ప్రమాదం కూడా ఉంది.

**ఎలా తెలుస్తుంది?**

కడుపు నొప్పితో పాటు ఛాతీలో నొప్పి, మంటా ఏర్పడతాయి. కడుపులో ఉబ్బరం, ఒక అసౌకర్యంగా అనిపిస్తుంది. అల్సర్లతో తరుచూ రక్తస్రావం కావడం వల్ల రక్తహీనత కూడా రావచ్చు. అల్సర్లతో కొందరిలో ఖాళీ కడుపున ఉన్నప్పుడు కడుపు నొప్పి వస్తే, కొందరిలో ఏమైనా తిన్నప్పుడు నొప్పి వస్తుంది. అల్సర్ల కారణంగా నోటి దుర్వాసన కూడా రావచ్చు. అల్సర్లు ఏర్పడ్డాక గానీ, ఏర్పడటానికి ముందు గానీ, ఇలా దుర్వాసన రావచ్చు. వీపు వెనుక రెండు జబ్బల మధ్య పట్టేసినట్లు అనిపిస్తుంది. వీళ్లల్లో మలబద్ధకం గానీ, విరేచన సమస్యగానీ ఉండవచ్చు. వికారమూ, వాంతులూ ఉండవచ్చు. అలాగే ఆకలి తగ్గడం, అజీర్తి సమస్య రావచ్చు. ఏ కొంచెం తిన్నా కడుపు పూర్తిగా నిండిపోయిన భావన కలుగుతుంది. కొందరిలో అస్తమానం నీళ్లూ ఊరడం కూడా కనిపిస్తుంది. ఇదీ అల్సర్ లక్షణమే. అల్సర్ వల్ల బరువు తగ్గడంతోపాటు కొందిరిలో నీరసం నిస్సత్తువా ఉంటాయి. కొందరిలో తలనొప్పి, పార్శ్వపు నొప్పి కూడా రావచ్చు. వీటితోపాటే దిగులూ ఆందోళన కూడా ఉంటాయి. చర్మ సమస్యలు, రుతుక్రమంలో తేడాలు ఇవన్నీ తలెత్తే ప్రమాదం ఉంది.

**అసలైన వైద్యం**

అల్లోపతి విధానంలో యాంటాసిడ్స్ ఇవ్వడం అనేది సమస్యను తటస్థంగా ఉంచడానికి మాత్రమే. అయితే ఈ యాంటాసిడ్స్ వల్ల తాత్కాలిక ఉపశమనమే లభిస్తుంది. యాంటీబయాటిక్స్ వల్ల హెచ్‌పైలోరి బ్యాక్టీరియా అయితే చనిపోవచ్చు కానీ, మ్యూకస్ మెంబ్రేన్ పొర దెబ్బ తిన్న కారణాన్ని మాత్ర వాళ్లు పట్టించుకోవడం లేదు. ఆయుర్వేదం ఇందుకు పూర్తిగా భిన్నమైనది. ఆయుర్వేదం మొత్తం జీర్ణవ్యవస్థను పెద్దపేగు,చిన్న పేగు వ్యవస్థలన్నిటినీ చక్కబరుస్తుంది.

జఠరాగ్నిని ఉత్తేజితం చేయడం ద్వారా మొత్తం జీర్ణవ్యవస్థనే శక్తివంతంగా మార్చగలుగుతున్నాం. ఆయుర్వేదంతో అల్సర్ సమస్య సమూలంగా పోవడమే కాదు. మీ ఆకలి, మీ జీర్ణశక్తి పెరిగి మీ జీవితం తిరిగి ఒక గొప్ప ప్రామాణికతను సంతరించుకోవడానికి ఆయుర్వేదం అండగా నిలబడుతుంది. ఆయుర్వేదం హెచ్ పైలోరా ఇన్‌ఫెక్షన్లను తొలగించి, అల్సర్ లక్షణాలను నిర్మూలించి, అది మరోసారి రాకుండా చేసి అల్సర్ తాలూకు ఏ బాధా లేకుండా చేస్తుంది. ఆ తరువాత మీ ఆహారాన్ని మీరు ఆస్వాదించవచ్చు. మీ ఆనందాన్ని మీరు పొందవచ్చు. మీ జీవితాన్ని దివ్యంగా జీవించవచ్చు.

# అన్నమూ ఆరోగ్యమే...



రైస్ తింటే శరీరంలో చక్కెర శాతం పెరుగుతుందనేది చాలామంది గాఢాభిప్రాయం. కానీ ఇది నిజం కాదు. రైస్‌ను పప్పు, కూర వంటి వాటితో కలిపి మితంగా తీసుకుంటే శరీరంలో చక్కెర శాతం పెరగదు. పైగా ఇదెంతో ఆరోగ్యకరమైన ఆహారం కూడా. ఇందుకు కారణాలేమిటో తెలుసుకుందాం... చాలామంది మేం రైస్ (తెల్ల అన్నం) తినం అంటుంటారు. ఎందుకు అని అడిగితే ఫ్యాట్ పెరుగుతాం అని జవాబిస్తుంటారు. దీనికి కారణం రైస్‌లో చక్కెర శాతం ఎక్కువ ఉండడమే. కానీ మనం తినేటప్పుడు రైస్ ఒక్కదాన్నే తినం. దానితోపాటు కూర, పప్పు, పెరుగు కూడా తింటాం. ఇలా తినడంవల్ల ప్రొటీన్లు, పీచుపదార్థాలు శరీరంలోకి వెడతాయి. రైస్ తినడం వల్ల చక్కెర శాతం పెరగదు. ఫ్యాట్ అవ్వరు. మితంగా తీసుకుంటే ఇది ఎంతో ఆరోగ్యకరమైన ఆహారం.

రైస్ శరీరానికి మంచిదని చెప్పడానికి చాలా కారణాలు ఉన్నాయి. అవి:

రైస్ శరీరానికి కావాల్సిన ఎనర్జీని వేగంగా అందిస్తుంది. జీర్ణక్రియ బాగా జరిగేట్టు సహకరిస్తుంది.

జీర్ణసంబంధమైన సమస్యలతో, అల్సర్, కడుపునొప్పితో బాధపడేవారికి రైస్ ఆరోగ్యకరమైన ఆహారం. తేలిగ్గా జీర్ణమైపోతుంది.

రైస్ వల్ల ఎలాంటి ఎలర్జీలు రావు. మధుమేహంతో బాధపడేవారు కూడా దీన్ని తీసుకోవచ్చు. కానీ పరిమిత పాళ్లల్లో తీసుకోవాలి.

ఇది యాంటి ఇన్‌ఫ్లమేటరీ కూడా. తిన్న వెంటనే నిద్ర వస్తుంది.

రైస్‌లో ఉండే మాంగనీసు వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

రైస్‌లో బి విటమిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియ సరిగా జరిగేట్టు సహకరిస్తుంది. అందులోని థయామైన్ ఆలోచనాశక్తిని పెంచుతుంది.

జీర్ణకోశాన్ని ఇరిటేట్ చేసే గ్లూటెన్ ఇందులో ఉండదు.

రైస్‌లో ఉన్న అమినోయాసిడ్ కంపోజిషన్ పరోక్షంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

రైస్‌లోని మెథియొనైన్ కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. లివర్ జబ్బులతో బాధపడేవాళ్లు కూడా రైస్ తినొచ్చు.

రైస్ వల్ల శరీరంలోని సెరొటోనిన్, మెలటోనిన్ హార్మోన్లు సరిగా పనిచేస్తాయి.

ఇందులో టైరోసైన్ అనే మరో ఎమినో యాసిడ్ ఉంది. అడ్రనలిన్ వంటి స్ట్రెస్ హార్మోన్ల మీద ఇది బాగా పనిచేసి చురుగ్గా పనిచేసేట్టు చేస్తుంది.

**వైట్ రైస్ లేదా బ్రౌన్ రైస్...ఏది మంచిది?**

బ్రౌన్ రైస్‌లో న్యూట్రియంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉన్నంత ఎక్కువ న్యూట్రియంట్లు వైట్ రైస్‌లో ఉండవు. కానీ బ్రౌన్ రైస్ తొందరగా జీర్ణం కాదు. వైట్ రైస్ తినేటప్పుడు తక్కువ పాలిష్ ఉన్న వాటిని తింటే మంచిది.

బ్రౌన్ రైస్ కన్నా వైట్ రైస్ ఇష్టపడేవాళ్లు చాలామంది ఉంటారు. వీళ్లు అన్నంలో పప్పులు కలిపి ఉడకబెట్టి తింటే మంచిది. అన్నం ద్వారా పోషకపదార్థాలు శరీరం లోపలికి వెళతాయి. పరిమితి మించకుండా రైస్ తింటే వచ్చే నష్టం ఏమీ లేదు. రైస్‌కు బదులు రిఫైన్డ్ ఫుడ్‌ని తినడం మానితే చాలా మంచిది.

# కలబందతో కథ మారదు!



శరీరంలోని మాలిన్యాలను తొలగించే లక్షణం కలబంద (అలోవెరా)లో ఉన్నప్పటికీ ఆ రసం తీసుకున్న వెంటనే రక్తంలో ఉన్న డ్రగ్స్ ప్రభావం తగ్గుతుందని చెప్పలేమంటున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. డ్రగ్స్ కేసులో సిట్ ముందు హాజరవడానికి ముందు సినీ ప్రముఖులు కలబంద రసాన్ని తీసుకుని కడుపును శుద్ధి చేసుకుంటున్నారని అధికారులు చెబుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో.. ఎంతో కాలంగా రక్తంలో కలిసిపోయిన మాదకద్రవ్యాల అవశేషాలను తొలగించే శక్తి కలబందకు ఉందా? అనే అంశంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. దీనిపై ఇంతవరకూ శాస్త్రీయమైన అధ్యయనాలేవీ జరగలేదుగానీ.. సప్త ధాతువుల్లో రెండో ధాతువైన రక్తాన్ని శుద్ధి చేసే గుణం కలబందలో కొంత వరకు ఉన్నప్పటికీ ఆ రసాన్ని 30-45 రోజులపాటు తీసుకుంటేగానీ దాని ప్రభావం రక్తం మీద కొంతైనా కనిపించదని కొందరు ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఏళ్ల తరబడి డ్రగ్స్ వాడటం వల్ల రక్తంలో కలిసిపోయే అవశేషాలు నాలుగైదు రోజులపాటు అలోవెరా జెల్ తాగినంత మాత్రాన రక్తపరీక్షల్లో కనిపించకుండా పోవని వారు స్పష్టం చేస్తున్నారు. మరికొందరు ఆయుర్వేద వైద్యనిపుణులేమో.. కలబంద రసం చర్మం మీద చూపినంత ప్రభావం రక్తంపై చూపుతుందనడానికి ఆధారాలేవీ లేవంటున్నారు.

**ఇదీ నేపథ్యం..**

కలబంద (అలోవెరా)ను మన పూర్వీకులు 'కుమారి' అని పిలిచేవారు. ఇది పూర్వం ప్రతి ఇంటి పెరట్లో, ఖాళీ ప్రదేశాల్లో విరివిగా లభించేది. జీర్ణశక్తిని పెంచేందుకు, జీర్ణాశయ సంబంధిత సమస్యలకు, ఎముకల వైద్యానికి కలబందను ఉపయోగించేవారు. పాశ్చాత్యులైతే ఐదు దశాబ్దాలుగా కలబందపై విస్తృతంగా పరిశోధనలు చేశారు. కలబంద రసం, దాని గుజ్జు చర్మ సౌందర్యాన్ని పెంచేందుకు, శరీరాన్ని కాంతిమంతం చేసేందుకు, చర్మరోగాలు నివారించేందుకు, కాలిన గాయాలను మాన్పేందుకు, శరీరంలోని మాలిన్యాలను తొలగించేందుకు ఉపయోగపడుతుందని నిర్ధారించారు. అప్పటి నుంచి కలబందను ప్రపంచవ్యాప్తంగా సౌందర్య సాధనాల్లో ఉపయోగించడం మొదలైంది. అలోవెరాకు అంతర్జాతీయంగా ఊహించనంత డిమాండ్ పెరిగింది. అలోవేరా జెల్, సబ్బులు, సౌందర్య సాధనాలు.. ఇలా పలురకాల ఉత్పత్తులు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి.

**వెంటనే రక్తశుద్ధి అసాధ్యం**

అలోవెరాను కాలిన గాయాలకు, ఎముకల సమస్యలకు ఉపయోగించేవారు. దీన్ని తీసుకున్న వెంటనే వేగంగా రక్తశుద్ధి జరిగి, రక్తంలోని ఉత్ప్రేరక అవశేషాలు తొలగిపోతాయని చెప్పలేం.

– డాక్టర్ క్రాంతి వర్ధన్, ఆయుర్వేద వైద్య నిపుణులు, హైదరాబాద్

**రక్తం మీద ప్రభావం... సందేహమే**

అలోవెరాకు శరీర మాలిన్యాలను తొలగించే గుణం ఉందని నిర్ధారించారు. రక్తంలో పేరుకుపోయిన అవశేషాలను తొలగించే గుణం ఉన్నట్లు నిర్ధారించలేదు.

చర్మకణాలపై చూపిన ప్రభావాన్ని అలోవెరా రక్తకణాలపైనా చూపించగలదా లేదా అనేది శాస్త్రీయంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

# ఇయర్‌ఫోన్స్‌తో ఇక్కట్లు

ఇయర్ ఫోన్స్ లేని జీవితాన్ని ఊహించలేనంతగా అవి మన జీవితంలో భాగాలైపోయాయి. వాటితో ఉపయోగాల మాట ఎలా ఉన్నా ఆరోగ్యపరమైన సమస్యలు మాత్రం బోలెడన్ని ఉన్నాయి. అవేంటంటే... హోరెత్తే సంగీతం: ఇయర్‌ఫోన్స్ పెట్టుకున్నా మ్యూజిక్ సౌండ్ బయటికి వినిపిస్తోందంటే మనం అవసరానికి మించిన వాల్యూమ్ పెట్టుకున్నామని అర్థం. అధిక శబ్దం చెవిలోని నరాల పై పొర మెలీన్ షీత్‌ను దెబ్బ తీస్తాయి. ఈ పొర చెవి నుంచి శబ్ద తరంగాలను మెదడుకు చేరవేయటానికి ఉపయోగపడుతుంది. ఈ పొర దెబ్బతింటే తాత్కాలికంగా లేదా శాశ్వతంగా వినికిడి శక్తి దెబ్బతింటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే ప్రతి గంటకోసారి హెడ్ ఫోన్స్‌ను చెవుల నుంచి తొలగిస్తూ ఉండాలి.

ఇయర్ ఇన్‌ఫెక్షన్స్: చెవుల్లోపలికి దూరి ఉండే హెడ్ ఫోన్స్ వల్ల చెవి ఇన్‌ఫెక్షన్స్ వచ్చే అవకాశాలు ఎక్కువ. హెడ్ ఫోన్స్ షేరింగ్ వల్ల కూడా ఒకరి నుంచి మరొకరికి చెవి ఇన్‌ఫెక్షన్లు సోకుతాయి. ఇతరుల హెడ్‌ఫోన్లు వాడుతూ ఉండే వారి చెవులను పరీక్షించినప్పుడు వాళ్లలో 98% మంది చెవుల్లో ప్రమాదకర బ్యాక్టీరియా ఉన్నట్టు ప్రయోగాల్లో తేలింది. హెడ్‌ఫోన్ వాడకం వల్ల చెవుల్లో తలెత్తే వేడి, తేమ బ్యాక్టీరియా పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది. ఓ గంటపాటు హెడ్‌ఫోన్స్ పెట్టుకుంటే ఆ సమయంలో బ్యాక్టీరియా 700 రెట్లు పెరుగుతున్నట్టు ప్రయోగాల్లో తేలింది.



హెడ్‌ఫోన్స్ శుభ్రత: 4 వారాలకోసారి ఇయర్ బడ్స్ మారుస్తూ ఉండాలి. హెడ్‌ఫోన్స్, బడ్స్‌లను శానిటైజ్ చేస్తూ ఉండాలి. ఇతరులతో హెడ్‌ఫోన్స్ ఎక్స్‌చేంజ్ చేసుకోకూడదు. అలాగే తక్కువ మోతాదులో మ్యూజిక్ వింటూ గంటకోసారి చెవులకు విశ్రాంతినిస్తూ ఉంటే హెడ్‌ఫోన్స్ దుష్ప్రభావాల నుంచి తప్పించుకోవచ్చు.

## తులసితో కఫానికి కట్టడి

ప్రతి ఇంటా తులసి మొక్క ఉండాలనీ, ప్రతి రోజూ తులసి పూజ చేయాలనే ఆలోచన వెనుక భక్తి విషయం మాత్రమే లేదు. తులసిలో అనేక వ్యాధులను నయం చేస్తూ, సంపూర్ణ ఆరోగ్యాన్ని నిలబెట్టే అద్భుతమైన ఔషధ గుణాలున్నాయి. అయితే, తులసి కోసం ఎక్కడో వెతికే పని లేకుండా, ఇంట్లోనే పెంచడం ద్వారా ప్రతి రోజూ తులసి ఆకులను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. అందుకే ఎక్కువ మంది ఇళ్లల్లో మనకు తులసి మొక్క దర్శనమిస్తుంది.

తులసి ఆకు రసాన్ని ఒక చెంచా తేనెతో కలిపి సేవిస్తే కఫంతో వచ్చే దగ్గు తగ్గిపోతుంది.

తులసి వేరునూ, శొంఠినీ సమతూకంలో తీసుకుని ఈ రెంటినీ మెత్తగా నూరి, కుంకుడు గింజ పరిమాణంలో మాత్రను తయారు చేసుకోవాలి. ఆ మాత్రల్ని ప్రతి రోజూ ఒకటి చొప్పున ఉదయాన్నే గోరు వెచ్చని నీటితో సేవిస్తే, చాల రకాల చర్మ వ్యాధులు తగ్గిపోతాయి.

తులసి, వెల్లుల్లిని నూరి, వాటి రసాల్ని చెవిలో వేస్తే చెవి పోటు తగ్గుతుంది.

ఒక చెంచా తులసి గింజలను ఒక కప్పు నీటిలో వేసి కాసేపు ఉంచి తాగితే, మూత్రం సాఫీగా రావడంతో పాటు కాళ్ల వాపులు తగ్గుతాయి.

ప్రతి రోజూ నాలుగైదు తులసి ఆకులు నమిలి మింగితే మానసిక ఆందోళనలు కూడా చాలా వరకు తగ్గే అవకాశాలు ఉన్నాయని ఇటీవలి పరిశోధనల్లో వెల్లడయ్యింది.



# ప్రోస్టేట్ గ్రంథికి ఏమన్నా అయితే....!

రోజుకు నాలుగైదు లీటర్ల దాకా నీళ్లు తాగాలి. కానీ, ఆ తాగిన నీటిలో చాలా భాగం మూత్రం ద్వారా తిరిగి బయటికి వెళ్లిపోవాలి కదా! ఆ ప్రక్రియ సాఫీగా సాగిపోకుండా, తరచూ అంతరాయం ఏర్పడుతుంటే అప్పుడు ఏం చేయాలి? ప్రోస్టేట్ గ్రంథి వ్యాధిగ్రస్థమైనప్పుడు వచ్చే చిక్కే ఇది. ఇంతకీ ప్రోస్టేట్ గ్రంథి ఏమిటి? అది వ్యాధిగ్రస్థం కావడం ఏమిటి? మనమంతా ప్రోస్టేట్‌గా పేర్కొనే గ్రంథి వాస్తవానికి అనేకమైన చిన్న చిన్న గ్రంథుల సమూహం. పురుషుల్లో మాత్రమే ఉండే ఈ గ్రంథి, మూత్రాశయానికి దిగువన, మూత్రనాళానికి చుట్టుకుని బాదం గింజంత పరిమాణంలో ఉంటుంది. నిజానికి, దేహ వ్యవస్థకు ప్రత్యేకించి ఆరోగ్యవ్యవస్థకు ఈ గ్రంథి ఎలా తోడ్పడుతుందో ఇప్పటికీ స్పష్టంగా తెలియదు. కాకపోతే, రేతస్సు ఉత్పత్తికీ, దాని విడుదలకూ ఒక వాహకంగా పనిచేస్తుంది. అయితే మిగతా అవయవాలలా కాకుండా, ప్రోస్టేట్ గ్రంథిలోని పాత జీవకణాలు చనిపోయి, బహిష్కరించబడక ముందే వాటికన్నా అధిక సంఖ్యలో కొత్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఫలితంగా దాని పరిమాణం అతిగా పెరుగుతుంది. దేహ ఆరోగ్య వ్యవస్థకు విరుద్ధంగా ఈ ప్రక్రియ ఎందుకు జరుగుతుందో ఇప్పటికీ స్పష్టంగా తెలియదు. నిజంగానే ఎవరికైనా ఈ పరిస్థితి ఏర్పడినప్పుడు మూత్రాన్ని బయటికి నెట్టడానికి, మూత్రాశయం గట్టిగా ప్రయత్నిస్తుంది. ఈ ప్రక్రియలో మూత్రాశయం గోడలు మందం కావడంతో పాటు గట్టిపడతాయి. పర్యవసానంగా క్రమక్రమంగా మూత్రాశయం చిన్నదైపోయి, పదేపదే మూత్ర విసర్జన చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. విసర్జనలోని అంతరాయం వల్ల మూత్రం లోపలే నిలిచిపోతుంది. ఫలితంగా అందులోని వ్యర్థ, విషపదార్థాలు సూక్ష్మజీవుల ప్రభావంతో మూత్రాశయం కంపరానికి గురై, కందిపోయి నొప్పి మొదలవుతుంది. ఈ క్రమంలో మూత్రాశయంతో పాటు మూత్రపిండాలూ వ్యాధిగ్రస్థమై రెండింటిలోనూ రాళ్లు ఏర్పడవచ్చు. సూక్ష్మ జీవుల వల్ల ప్రోస్టేట్ గ్రంథి వ్యాధిగ్రస్థమైనప్పుడు వాచి, కంది, గడ్డలు కట్టి, చీముపట్టి బాధలు, పోట్లు కలిగించవచ్చు. దీన్నే ప్రోస్టటైటిస్ అంటారు. ఈ వ్యాధికి వయసుతో నిమిత్తం లేదు. కొందరి ప్రోస్టేట్ గ్రంథిలో కేన్సర్ వ్యాధి సంభవించి, విషపూరిత కణాలు కుప్పతెప్పలుగా ఉత్పన్నం కావచ్చు. అందుకే ప్రోస్టేట్ సమస్యలతో బాధపడుతున్నవారు తమకున్న అసలు సమస్య ఏమిటో వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకోవడం చాలా అవసరం.

**కారణాల్లో కొన్ని.....**

50 ఏళ్లకు పైబడిన పురుషుల్లో వివిధ కారణాల వల్ల వారి ప్రోస్టేట్ గ్రంథిలో డైహైడ్రో టెస్టోస్టిరాన్ అనే రసాయన సాంద్రత పెరుగుతుంది, దీనికి ప్రోస్టేట్ గ్రంథిలోని జీవకణాలను కుప్పతెప్పలుగా పెంచే గుణం ఉందని వైద్య శాస్త్రజ్ఞుల నమ్మకం. అయితే ఏ వయసులోనైనా మూత్ర విసర్జనకు సంబంధించి ఏ చిన్న సమస్యనైనా నిర్లక్ష్యం చేయడం ఆరోగ్యానికి హానికరం.

**మూలికా వైద్యం...**

ప్రోస్టేట్ అసహజ పెరుగుదలకు, బాధాకరమైన ప్రోస్టటైటిస్ సమస్యలకూ సమర్థమైన మూలికా చికిత్సలు ఉన్నాయి.

సాపాల్మిటో అనే మూలికతో కలిగే ఉపయోగాలు చాలా ఎక్కువ. ప్రత్యేకించి, ప్రోస్టేట్ గ్రంథి పెరుగుదలకు, జీర్ణవ్యవస్థలకు సంబంధించిన అనేక వ్యాధులు నయమవుతున్నాయి. యూరోపియన్ దేశాలు అన్ని రకాల మూత్ర వ్యవస్థాపరమైన, ప్రోస్టేట్ గ్రంథిపరమైన వ్యాధులకు ఈ మూలికనే వాడుతున్నారు.

చైనీస్ జిన్సింగ్స్ అనే మూలికనూ, తేనెటీగలు సేకరించిన పుప్పొడినీ కూడా ఈ వ్యాధులకు వాడుతున్నారు.

అమెరికాలోని మహగొని అనే చెట్టు చిదుకు పుల్లలకు, ఆకులకు, బెరడుకు కూడా ప్రోస్టేట్ గ్రంథి పెరుగుదలనూ, బ్యాక్టీరియాతో వ్యాధిగ్రస్థమైన ప్రోస్టేట్ గ్రంథినీ, ప్రోస్టేట్ కేన్సర్‌నూ నయం చేయగల శక్తి ఉందని కనుగొన్నారు.

కూచ్‌గ్రాస్, ఎకినేసియా, హైడ్రెంజియా, బెర్బరీస్, బచ్చు, స్టింగింగ్ నెట్టిల్ అనే మూలికలను కూడా ప్రోస్టేట్ గ్రంథులకు వాడి, శస్త్ర చికిత్సతో అవసరం లేకుండా చేస్తున్నారు.

అయితే ప్రోస్టేట్ పెరుగుదలకు, మిగతా ప్రోస్టేట్ వ్యాధులకూ, దేహ వ్యవస్థలోని మిగతా రుగ్మతలను గమనికలోకి తీసుకుని అందిస్తారు.



ఆటంకపరుస్తుంది. మూత్రం అనుకున్న వెంటనే రాకపోవడం, వచ్చినా ఏదో ఇరుక్కున్నట్లు సన్నగా రావడం, మూత్రం ఆగి ఆగి, చుక్క లు చుక్కలుగా రావడం, రాత్రిపూట తరుచూ మూత్రం రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవన్నీ పరిమితిని మించి ప్రోస్టేట్ గ్రంథి పెరగటాన్ని సూచిస్తాయి.

# న్యూయార్క్లో స్టార్ హీరోయిన్ రెస్టారెంట్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా తన తొలి టీవీ షో క్వాంటికో తర్వాత హాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం జాయింట్ వెంచర్ లో వెబ్ సిరీస్ లు సినిమాల నిర్మాణంతో పాటు రకరకాల ప్రణాళికలతో పీసీ బిజీగా ఉంది. అమెరికన్ పాప్ స్టార్ నిక్ జోనాస్ ను వివాహం చేసుకుని యుఎస్ లో ఖరీదైన బంగ్లా కొన్న తరువాత ప్రియాంక ఇప్పుడు న్యూయార్క్ నగరంలో సోనా అనే సొంత రెస్టారెంట్ ను ప్రారంభించింది.ప్రియాంక ఇన్ స్టాగ్రామ్ లో తన రెస్టారెంట్ కి సంబంధించిన కొన్ని ఫోటోలను షేర్ చేసింది. 3 సంవత్సరాల ప్రణాళిక తర్వాత సోనా రెస్టారెంట్ ని ప్రారంభించాం.. ప్రేమతో దీనికోసం శ్రమించాము.. అని పేర్కొంది. రెస్టారెంట్ లో మిమి అనే ప్రైవేట్ భోజనాల గది పీసీ కోసం ఉంది.రెస్టారెంట్ ఇంటీరియర్ ను భారతీయ కళాకారులు రూపొందించారు. తన స్నేహితులతో కలిసి పీసీ ఇండియన్ స్టైల్ చిరుతిండి పానిపురిని ఆస్వాధిస్తున్న ఫోటోను పీసీ షేర్ చేసింది. బాలీవుడ్ లోనే ప్రామిస్సింగ్ ఎంటర్ ప్రెన్యూర్ గా పీసీ దూసుకుపోతోందనే చెప్పాలి.

## లెజెండ్రీ స్టార్ తనయుడి మరో భారీ ప్రాజెక్ట్



బాలీవుడ్ లెజెండ్రీ స్టార్ నటుడు ఇర్ఫాన్ ఖాన్ ను ప్రేక్షకులు అంత సులభంగా మర్చిపోలేరు. ఆయన మృతి చెంది ఏడాది దాటినా కూడా ఆయన జ్ఞాపకాల్లోనే అభిమానులు ఉన్నారు. ఆయన నటించిన సినిమాలతో ఆయన బతికే ఉన్నాడంటూ అభిమానులు ఆయన్ను తల్చుకుంటు ఉన్నారు. ఈ సమయంలో ఆయన తనయుడు బాబిల్ ఖాన్ హీరోగా ఎంట్రీ ఇచ్చేందుకు సిద్దం అయ్యాడు. ఇర్ఫాన్ ఖాన్ కు తన కొడుకు బాబిల్ ను హీరోగా చేయాలనే కోరిక. అందుకే ఆయన ఉన్న సమయంలోనే యాక్టింగ్ కోర్సులో జాయిన్ చేశాడు. విదేశీ యూనివర్శిటీలో యాక్టింగ్ తో పాటు ఫిల్ మేకింగ్ లో ట్రైనింగ్ తీసుకున్న బాబిల్ ఖాన్ బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు.బాలీవుడ్ లో నెట్ ఫ్లిక్స్ వారు 'ఖాలా' పేరుతో బాబిల్ ఖాన్ హీరోగా సినిమాను నిర్మించారు. తాజాగా మరో భారీ ప్రాజెక్ట్ లో అవకాశంను బాబిల్ ఖాన్ దక్కించుకున్నాడు. బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్ షూజిత్ సిర్కార్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందబోతుంది. గతంలో షూజిత్ సిర్కార్ దర్శకత్వంలో ఇర్ఫాన్ ఖాన్ నటించాడు. 2015 సంవత్సరంలో వచ్చిన పీకూ సినిమా ఇర్ఫాన్ కు మంచి సక్సెస్ ను తెచ్చి పెట్టింది.తండ్రికి సక్సెస్ అందించిన షూజిత్ సిర్కార్ దర్శకత్వంలో బాబిల్ ఖాన్ నటించేందుకు సిద్దం అయిన నేపథ్యంలో బాలీవుడ్ వర్గాల్లో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా ఖచ్చితంగా సినిమా బాబిల్ ఖాన్ ను స్టార్ గా మార్చుతుందని అంతా నమ్మకంగా చెబుతున్నారు. ఈ సినిమా విడుదల విషయమై త్వరలో మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పవన్ ను ఇక నుంచి అలాగే పిలుస్తా: బండ్ల గణేష్



"పవన్ కల్యాణ్ కు అభిమానులు ఉండరు.. భక్తులు మాత్రమే ఉంటారు" అని అన్నాడు.. 'గబ్బర్ సింగ్' ఆడియో ఫంక్షన్లో దర్శకుడు హరీష్ శంకర్! ఆయన చెప్పినట్టుగానే.. పవర్ స్టార్ ఫ్యాన్స్ కూడా పవన్ ను అదే విధంగా ఆరాధిస్తారు. తమ అభిమానాన్ని ఎవరెస్టు రేంజ్ లో చూపిస్తారు.అయితే.. బండ్ల గణేష్ మాత్రం నేరుగానే ఈ విషయాన్ని ప్రకటించాడు. 'గబ్బర్ సింగ్' చిత్రాన్ని బండ్ల గణేష్ నిర్మించిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా పవన్ ను తన దేవుడిగా చెప్పేశాడు. తన గుండెలు చీల్చి చూస్తే.. అందులో పవనే ఉంటాడని వ్యాఖ్యానించాడు.ఈ మధ్య 'వకీల్ సాబ్' ఈవెంట్లోనూ మరోసారి తన 'దేవుడి'పై ఉన్న ప్రేమను చాటుకున్నాడు. అయితే.. లేటెస్ట్ గా సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్ అవుతోంది. ఇన్నాళ్లూ.. పవన్ ను దేవుడిగా పిలిచానని ఇకపై 'దేవర' అని పిలుస్తానంటూ చెప్పుకొచ్చాడు."నా దేవరతో నేను.. భక్త కన్నప్ప పరమేశ్వరుడిని దేవర అని పిలుచుకునేవారు. నేను కూడా ఈ రోజు నుంచి నా బాస్ ని 'దేవర' అని పిలుస్తాను" అంటూ ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్ కు తాను అయ్యప్ప మాల వేసుకున్నప్పుడు పవన్ తో కలిసి దిగిన ఫొటోను షేర్ చేశారు. ఈ ట్వీట్ ను మెగా ఫ్యాన్స్ షేర్ల మీద షేర్లు చేస్తున్నారు.కాగా.. త్వరలో పవన్ తో మరో సినిమా చేసేందుకు బండ్ల గణేష్ సిద్ధమైన సంగతి తెలిసిందే. గబ్బర్ సింగ్ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నెక్స్ ట్ మూవీకి ప్లాన్ చేస్తున్నాడు. ఇది వీరి కాంబోలో రాబోతున్న హ్యాట్రిక్ మూవీ. సరైన దర్శకుడి కోసం చూస్తున్నామని ఫైనల్ కాగానే మూవీ స్టార్ట్ చేస్తామని చెప్పాడు బండ్ల.

## ద్విభాషా చిత్రంలో రకుల్..!

దక్షిణాది, బాలీవుడ్ చిత్రాలతో బిజీగా ఉన్న రకుల్ ఓ ద్వి భాషా చిత్రంలో అవకాశాన్ని దక్కించుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకెళ్తే...తమిళ దర్శకుడు ఎ.ఎల్.విజయ్ తెలుగు, తమిళ భాషల్లో ఓ సినిమాను రూపొందిస్తున్నారు. 'అక్టోబర్ 31..లేడీస్ నైట్' పేరుతో రూపొందుతోన్న ఈ చిత్రంలో విష్వక్ సేన్ హీరో ఇందులో నివేదా పేతురాజ్, రెబా మోనిక జాన్, మంజిమ మోహన్, మేఘా ఆకాశ్ హీరోయిన్స్గా నటిస్తున్నారు. కాగా.. ఇప్పుడు దర్శకుడు విజయ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ను కూడా తీసుకున్నారట. ఈమె పాత్ర ఎలా ఉండబోతుందనేది తెలియాలంటే కొన్ని రోజులు వెయిటింగ్ తప్పదు. ప్రస్తుతం ఈ సినిమా ఫైనల్ షెడ్యూల్ హైదరాబాద్లో జరుగుతోంది. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతోంది. మరో వైపు ఎ.ఎల్.విజయ్ తెరకెక్కించిన తలైవి విడుదలకు సన్నద్ధమవుతోంది.

# సూపర్ స్టార్ రజినీ పై సీనియర్ నటి సంచలన కామెంట్స్..!



సూపర్ స్టార్ రజినీకాంత్ పై నటి కస్తూరి చేసిన రీసెంట్ పోస్ట్ సోషల్ మీడియాలో గుప్పుమంటోంది. ఎందుకంటే ఆ పోస్టులో కస్తూరి రజిని ఆరోగ్యం గురించి తెలుసుకోవాలి అనే విషయం అర్ధమవుతుంది. కానీ ఆమె అడిగిన విధానం పై సోషల్ మీడియాలో నేటిజన్లు ఫైర్ అవుతున్నారు. అయితే ఏడుపదులు వయసు దాటినా సూపర్ స్టార్ రజినీ సినిమాలతో అలరిస్తున్నాడు. కానీ కొన్నేళ్లుగా ఆయన సినిమాలు చేస్తూనే ఓవైపు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నాడు. ఆ రజినీ రాజకీయప్రవేశం చేయనునట్లు తెలిపారు. కానీ ఆరోగ్య సమస్యలు కారణంగానే రజినీ పాలిటిక్స్ అనేది మానుకున్నారు.అయితే ఇటీవలే కరోనా సెకండ్ వేవ్ కారణంగా నిలిచిపోయిన అన్నాతే సినిమా షూటింగ్ కూడా పూర్తి చేసేసాడు రజినీ. ప్రస్తుతం తదుపరి సినిమా మొదలు పెట్టాల్సి ఉంది. కానీ ఆరోగ్యం నిలకడ సహకరించక ఆయన ఆసుపత్రిలో టెస్ట్ చేయించుకునేందుకు అమెరికా వెళ్ళాడు. అయితే రజినీ అమెరికా వెళ్లి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇలాంటి సమయంలో నటి కస్తూరి.. 'చాలా రోజులుగా భారతీయులకు అమెరికాలో అడుగు పెట్టేందుకు పర్మిషన్ లేదు. అలాంటి పరిస్థితిలో రజినీ ఎలా వెళ్లారని ప్రశ్నించింది. అమెరికాలో హెల్త్ ఎమర్జెన్సీ అయినా అలో చెయ్యట్లేదు. మరి రజినీ ఎలా వెళ్లాడు అనేది పిచ్చిలేపుతుంది' అంటూ సంచలనానికి తెరలేపింది.మేయో క్లినిక్ వెళ్లాడు రజినీ. అంటే అసలులో గుండెకు సంబంధించి క్లినిక్ అది. మరి రజినీ గారికి అందులో ఏం పని..? సూపర్ స్టార్ కు అమెరికాలో పర్మిషన్ ఎలా దొరికింది? అంటూ చాలా ప్రశ్నలు గుప్పించింది. గతంలో జరిగినవి గుర్తు తెచ్చుకొనే తాను ఈ పోస్ట్ పెట్టినట్లు తెలిపింది. అయితే అందరితో పాటు తాను కూడా రజినీ ఆరోగ్యం గురించి టెన్షన్ పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కస్తూరి బిగ్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కానీ కస్తూరి పోస్ట్ పై సోషల్ మీడియాలో భారీ రెస్పాన్స్ వస్తుంది. ప్రస్తుతం కస్తూరి గృహలక్ష్మి అనే తెలుగు టీవీ సీరియల్ లో నటిస్తుంది. ఇక అన్నాతే సినిమాను శివ తెరకెక్కించాడు. సినిమా దసరాకు రాబోతున్నట్లు టాక్.

# 'విక్రమ్' సినిమాలో నరైన్..!




విశ్వనటుడు కమల్ హాసన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విక్రమ్'. ఇందులో కోలీవుడ్ నటుడు నరైన్ నటించ బోతున్నాడట. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే టీజర్ వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంది. భారీ యాక్షన్ ఎంటర్టైనర్గా రాబోతున్నట్టు దర్శకుడు టీజర్లోనే హింట్ ఇచ్చాడు. ఇక ఇప్పటికే ఈ సినిమా కోసం ఫహద్ ఫాసిల్, అర్జున్ దాస్, విజయ్ సేతుపతి లాంటి ప్రముఖ నటులను ఎంచుకున్నారు. తాజాగా మరో టాలెంటెడ్ యాక్టర్ నరైన్ కూడా ప్రాజెక్ట్లో జాంుున్ వెుుదలు మ్యూజిక్ సంగీతం విన్నర్స్ ఆరివ్ అయ్యాడట. జూలై మొదటి వారంలో షూటింగ్ పెట్టేందుకు చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. సెన్సేషన్ అనిరుధ్ రవిచంద్రన్ దీనికి అందిస్తున్నాడు. అలాగే నేషనల్ అవార్డు స్టంట్ కో-ఆర్డినేటర్స్ అన్బు - ఈ చిత్రానికి యాక్షన్ కొరియొగ్రఫీ అందివ్వనున్నారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com